ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	బోర్డు ద్వారా
	రూ.	రూ.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

పత్రికా లేఖన మేనేజరు.

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephone 4343

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ వాంఛీయ సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 • వెల : 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 172 | విజయవాడ, డిసెంబరు 24, 1970 గురువారం | 6 పేజీలు :: 12 పైసలు

"సహచరులను సంప్రతించి, మధ్యంతర ఎన్నికలపై ప్రకటన"

జమ్మూ పత్రికా గోష్ఠిలో ప్రధాని శ్రీమతి ఇందిర వివరణ

ఆర్. ఎస్. ఎస్. నిషేధం సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు వెల్లడి

జమ్మూ, డిసెంబరు 23— లోకసభకు మధ్యంతరం ఎన్నికల సమస్యను గురించి సహచరులతో సంప్రతించిన తరవాత ప్రకటించగలనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీనగర్‌కు బయలుదేరడానికి ముందు పత్రికా గోష్ఠిలో ఆమె మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. మధ్యంతరం ఎన్నికలను గురించి ప్రశ్నించగా, "సహచరులతో సంప్రతించిన తరువాత నేను వైదైను ప్రకటించగలను" అని అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇంతవరకు తాను మధ్యంతరంఎన్నికలను గురించి ఆలోచించడంలేదని అంటూ వచ్చారు.

అధికార కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశాన్ని రేపు ఏర్పాటు చేయాలని పార్టీ అధ్యక్షుడు శ్రీ జగజీవన్ రామ్ నిర్ణయించడంతో ప్రధాని నేడు చేసిన వ్యాఖ్యకు రాజకీయ పరిశీలకులు హెచ్చు ప్రాధాన్యం యిస్తున్నారు.

కాశ్మీర్‌లో కాల్పుల విరమణ రేఖ

కాశ్మీర్‌లో కాల్పుల విరమణ రేఖను గురించి ఇండియా అభిప్రాయాలను మార్చుకొనవలసిన ఎత్తిత్తి ఏదీ లేదని ప్రధాని మరొక ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

కాల్పుల విరమణ రేఖను గురించి ఇండియా అభిప్రాయాలు అందరికీ తెలిసినవేనని, ఈ అభిప్రాయాలను, పార్లమెంటు లోను, వెలుపల కూడా పెక్కుసార్లు చెప్పడం జరిగిందని అన్నారు.

కాల్పుల విరమణ రేఖను అంతర్జాతీయ పరిహద్దుగా ప్రకటించాలని జమ్మూవిస్తు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ఇటీవల శ్రీనగర్‌లో చేసిన ప్రకటన గురించి ప్రధాని ప్రశ్నించగా, ప్రధాని పై సమాధానం యిచ్చారు.

కాశ్మీర్‌లో "కొన్ని శక్తులు" అసెంబ్లీలో ప్రవేశించిన తరవాత రాజ్యాంగాన్ని పరిత్యాగం చేయడానికి ప్రయత్నిస్తే ఎట్టి దర్యాప్తైకొంటాయి అని అడిగిన ప్రశ్నకు ఆమె జవాబు చెబుతూ రాజ్యాంగాన్ని ఈ శక్తులు పరిత్యాగం చేయకుండా నిరోధించేందుకు కొన్ని మార్గాలను కనుగొనడం జరుగగలదని అన్నారు.

ఈ వివరాలను ప్రధాని వివరించ లేదు.

ఎన్నికలకు సమయం ఆసన్నమయినప్పుడు షేక్ అబ్దుల్లా పోటీ చేయడానికి అనుమతించేది. లేనిది నిర్ణయించలేమని ప్రధాని అన్నారు.

కాశ్మీర్‌లో అధికార కాంగ్రెసు నడిపే స్తున్న విధానం గురించి ప్రశ్నించగా, పార్టీ సమైక్యంగా వుందని ప్రధాని అన్నారు. కలవి పరిచేయడానికి రాష్ట్ర పాలనా యంత్రం ఒక ప్రాతినిధికను రూపొందించుకొన్నారని ప్రధాని అన్నారు. ఇటీవల కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్, శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం కలసి కాశ్మీర్‌లో ఈ ప్రాంతంలో వర్తమానాలను, ఈ వర్తమాన మంత్రివర్గాలను ఇచ్చిందని అన్నారు.

అధికార కాంగ్రెస్ విధానాలను, కార్యక్రమాన్ని నమర్థించే వారందరు తమ పార్టీలో చేరడాన్ని హర్షించదగినదని ప్రధాని అన్నారు.

జమ్మూ ప్రాంత ప్రజలు చిన్న సమస్యలు లేవనెత్తారని. ఈ దోరణి కాశ్మీర్ లోయలోని ప్రజలకు, జమ్మూ ప్రాంతం వారికి మధ్య అనవసరమైన అపోహలకు దారితీయగలదని అన్నారు.

కాశ్మీర్, జమ్మూ కూడా కీలకమైన ప్రాంతాలని. ఇక్కడి ప్రజలు సమైక్యంగా జీవించాలని ప్రధాని అన్నారు. సమైక్యతకు భంగం కలిగించే విధంగా వ్యవహరించరాదని ఆమె అన్నారు.

ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆమె అన్నారు.

కాశ్మీర్‌లో 20 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అరెస్టును గురించి ప్రధానిని ప్రశ్నించగా, ప్రతి కేసును పరిశీలించవలసి వస్తుందని ప్రధాని అన్నారు.

జమ్మూ, కాశ్మీర్ ప్రాంతం ప్రజల ఇబ్బందులు ప్రత్యేకమైనవికావని, త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న మహారాష్ట్ర ఇతర రాష్ట్రాలలో కూడా ఇట్టి సమస్యలు తలఎత్తుతున్నాయని అన్నారు.

ఈ సమస్యలను పరిష్కరించి. వీటికి పరిష్కారం కనుగొనడానికి తమ ప్రభుత్వం శ్రీ జి. ఎం. సాదిక్ ప్రభుత్వం కూడా కృషి చేస్తున్నాయని ప్రధాని వివరించారు.

(మిగతా 3 వ పేజీలో)

నక్సలైట్ పార్టీలో ముసలం

చారుముజుందార్‌పై యు.పి. శాఖ విమర్శ

కలకత్తా, డిసెంబర్ 23 — భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు - లెనినిస్టు) అధ్యక్షుడు శ్రీ చారుముజుందార్ తానొక "భారత మావో"గా చిత్రించుకొని ప్రయత్నంలో అసలు మావో బోధనలే గాలికివదిలి వేస్తున్నారని ఉత్తర్ప్రదేశ్ నక్సలైట్ పార్టీ కమిటీ ఆరోపించింది.

రాష్ట్ర కమిటి ఒక తీర్మానంచేస్తూ, "వర్గ శత్రువుల నిర్మూలన"తో పాటు ముజుందార్ పాత్రకమాలను తీవ్రంగా ఖండించింది.

శ్రీ ముజుందార్ అనుసరిస్తున్న వంతాపాటి పెరుగుదలకుగాక దాని సంపూర్ణ నిరాకరణకే దారితీస్తుందని హెచ్చరించింది.

"మావో పేరుతోనున్న ముజుందార్ మావో బోధలకు వ్యతిరేకమైన అతివాద దుస్సాహసిక వంతాను అనుసరిస్తున్నారని" అతీర్మానం విమర్శించింది.

పశ్చిమ బెంగాల్‌కు రాష్ట్ర కమిటీ ఈ తీర్మానం అమోదించింది.

వేటి "విప్లవ విప్లవ" పరిస్థితులలో సమావేశం అవాంఛనీయమన్న రాజకీయ ముజుందార్ పార్టీ కేంద్ర కమిటీ సమావేశాన్ని ఆరవదానికి నిరాకరిస్తూవచ్చారని కూడా ఆ తీర్మానం విమర్శించింది.

"ఆయన చెప్తున్నవన్నీ పార్టీని నవనవ్యంత దిద్దాలు ప్రధాన పాత్రగా మార్చడమే నని అందులో వుంది.

సోవియన్ విప్లవం అనేది దీర్ఘకాలిక, ప్రజల ప్రజాస్వామిక విప్లవం ద్వారా జరగవలసిన పరిణామమన్న మావో సిద్ధాంతాన్ని ముజుందార్ మోసంగా ఉల్లంఘించారని ఆ తీర్మానం విమర్శించింది. శ్రీ ముజుందార్, విప్లవం రెండు దశలను గుండరగోళపరచి వ్యక్తిగత హత్యాకాండ రూపంలో ఎదురు దాడులు ప్రారంభించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారని అందులో వుంది.

"తన మావో వ్యతిరేక వంతా చిరరకు ఆయనను పార్టీ కార్యకలాపాలను గ్రామీణ స్థాయినుంచి కలకత్తాలాంటి పట్టణ ప్రాంతాలకు మార్చేటట్టు చేసిందని అందులో వుంది.

విరిష్ఠరాస్యతా నిర్మూలనకు కృషిచేసిన శ్రీమతి వెల్డ్‌ఫిషర్ (లక్నో)కు ప్రపంచ వైజ్ఞానిక సమితికి చెందిన మహమ్మద్ రెజా పహాలవి — నడెజ్డాక్రుప్‌స్కయా బహుమతులను ఢిల్లీలో ప్రదానం చేస్తున్న విద్యా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు

ఎయిర్‌లైన్స్ పైలట్స్‌కు మేనేజిమెంట్ అల్టిమేటమ్

శుక్రవారం సాయంత్రంలోగా పనులకు తిరిగి రాకపోతే సర్వీస్ బ్రేక్‌గా పరిగణన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— రానున్న 36 గంటలలోగా ఉద్యోగాలలోకి ప్రవేశించవలసిందని, అలా ప్రవేశించకపోతే గైరుహాజరైన కాలం "సర్వీసు బ్రేక్"గా పరిగణించ బడుతుందని ఇండియన్ ఎయిర్ లైన్స్ తన పైలట్స్‌ను హెచ్చరించింది.

పైలట్స్ మంది ప్రత్యుత్తరానికి పెట్టిన గడువు నేటి ఉదయం పది గంటలతో వెళ్లి పోగానే సంస్థ ప్రతినిధి ఈ విషయాన్ని తెలియజేశారు.

36 గంటల గడువు అంటే నేటి ఉదయం అయిదు గంటలనుంచి డిసెంబరు 25 వ తేదీ శుక్రవారం సాయంత్రం అయిదు గంటల వరకు

మేనేజిమెంట్ చేసిన కడపటి ప్రతిపాదనకు పైలట్స్ తమ సమాధానాన్ని నేటి ఉదయం పది గంటలవరకు అందజేయలేదు.

పైలట్స్ పనిచేయని కాలానికి జీతం మినహాయించడం అదుగుతుందన్న ఉత్తరువు ఇదివరకే జారీచేసినట్టు కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

జీతాల కోత ఈ నెల నుంచి అమలులోకి వస్తుంది.

పెట్టిన గడువు అయిపోయింది కనుక తమపని ధర్మగైకొనేహక్కు తమకు కలదని మేనేజిమెంటు భావిస్తున్నట్టు కూడా ఆ ప్రతినిధి వివరించారు.

దక్షిణ్యతిరేకంగా పనిచేసిన పైలట్స్‌పై ఇంకా చర్యగైకొనడానికి ఎయిర్ లైన్స్ ఆలోచిస్తున్నది.

సంఘం ప్రెసిడెంటు కొంచాయి పెళ్ళి తన సహచరులతో సంప్రతించడానికి మేనేజిమెంటు ఎటువంటి సందర్భంలోను ఎట్టి అర్థంతరం చెప్పలేదని. వివాద పరిష్కారానికి సంప్రతింపులను జరిపే అవకాశం ఇంకా సంఘం ప్రతినిధులకు వున్నదని అన్నారు.

మేనేజిమెంట్‌తో రెండురోజులపాటు జరిపిన సంప్రతింపుల పరిణామాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలనుకుని పైలట్స్ సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎస్. ఎన్. భాగ్గి, ప్రధాన కార్యదర్శి శ్రీ రావు తెలియజేశారు.

వివాదం విషయంపై మేనేజిమెంట్‌తో సంప్రతించడానికి సిద్ధమని ప్రభుత్వం తెలియజేసింది.

సంప్రతింపులకు అవకాశాలను మేనేజిమెంట్ లేకుండా చేసిందని, బెదరింపులు హెచ్చరికలు చేస్తున్న పరిస్థితులలో మేనేజిమెంట్‌తో సంప్రతింపులు జరపలేమని వారు అన్నారు.

సంస్థ పైర్మన్ శ్రీ మోహన్ కుమారమంగళం సమస్యను ఆత్మగౌరవానికి సంబంధించినదిగా భావిస్తున్నారని అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

భూకమతాల పరిమితి చట్టం సవరణ బిల్లు

కొన్ని మినహాయింపుల రద్దుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 23— భూకమతాల పరిమితి చట్టం క్రింద వున్న కొన్ని మినహాయింపు సౌకర్యాలను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియచేస్తోంది.

1960 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల పరిమితి చట్టం సవరణకు ఉద్దేశించిన బిల్లును రాష్ట్ర శాసనసభ బడ్జెటు సమావేశంలో ప్రవేశపెడతారు.

చెరువు శిఖరాలక్రింద వున్న భూములు ఉద్యానవనాలు, నిమ్మ, నారంగి విస్తీర్ణంగా విస్తరించి వున్న శిఖరాలు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల ఉన్ని పరిశ్రమల క్రింద వున్న ప్రత్యేక శిఖరాలకు సంబంధించి ఇంతవరకు వున్న మినహాయింపు సౌకర్యాలను ఇప్పుడు రద్దు చేస్తారు. ఇకముందు ఇటువంటి భూములు పరిమితి చట్టం క్రిందికి వస్తాయి.

ప్రస్తుత చట్టం క్రింద ఈ ప్రత్యేక రకం భూములకు భూకమతాల పరిమితి చట్టం అమలుజరుపుతుంది మినహాయింపు కల్పిస్తారు.

ధర్మదాయవిభాగాలు, విద్యాసంస్థలు, సహకార శిఖరాలు, భూమి తనఖా బ్యాంకులు, భూములు, కాఫీ, రబ్బరు తోటలు, ఉద్యానవనాలు, పశుపోషణ, పాడి పరిశ్రమలు, ఉన్ని పరిశ్రమల కోసం ఏర్పాటయిన ప్రత్యేక శిఖరాలు.

రెండు రైలు పెట్టెల దగ్ధం

హుబ్లీ సమీపంలో ప్రదర్శకుల చర్య

హుబ్లీ, డిసెంబర్ 23— మహాజన్ కమిషన్ నివేదికను పార్లమెంటులో సమర్పించడంకు నిరసనగా ఆందోళన జరుపుతున్న ప్రదర్శకులు నేడు ఉదయం ఇక్కడకు 75 కిలోమీటర్ల దూరంలోవున్న హూనాబీరగూడు ఎక్స్‌ప్రెస్ బోగీలకు నిప్పుపెట్టినట్టు నేడిక్కడకు వార్తలు అందాయి.

రైలు మారాసు పెక్కుచోట ఏకీకేవేట తెలుస్తున్నది. స్పెషల్ పోలీసులు కూడా గణనీయమైనట్టు వార్తల్లోని.

అనేవు పోలీసు బలంతో పోలీసు సూపరింటెండెంట్ ఆ స్థలానికి వెళ్ళారు.

రైల్వే పెట్టెలకు నిప్పుపెట్టిన హింసలో 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు వున్నాయి.

స్టేషన్ కొంత పూర్తిగా దగ్ధమైనదని, గార్డు వ్యాన్ పాక్షికంగా తగులబడినదని రైల్వే డివిజనల్ ఆఫీసుకు వర్తమానం చేరింది.

హావేరి పట్టణంలో పరిస్థితి ఉత్రిక్తంగా వున్నది.

జనవరి 15 వ తేదీన తెలంగాణా దినోత్సవం

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, డిసెంబర్ 23— జనవరి 15 వ తేదీన తెలంగాణా దినోత్సవం జరపడానికి తెలంగాణా కాంగ్రెసు పథకాలు చేస్తున్నదని అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ నేడు ప్రకటించారు.

ఈ ఉత్సవాలలో విద్యార్థులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. అల్పసంఖ్యాకవర్గాలవారు పెద్దఎత్తున పాల్గొనాలని అయన విజ్ఞప్తి చేశారు.

రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజు మంది విద్యార్థులు ప్రత్యేక తెలంగాణా కోసం పోరాటం ప్రారంభించారని శ్రీ లక్ష్మణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

యు.పి. అసెంబ్లీనుంచి రాజ్యసభకు బి. కె. డి. అభ్యర్థి ఎన్నిక

లక్నో, డిసెంబర్ 23— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికలో భారతీయ క్రాంతిదళ్ అభ్యర్థి శ్రీ శివస్వరూపసింగ్ ఎన్నికైనారు.

శ్రీ శివస్వరూపసింగ్ తన ప్రత్యర్థి శ్రీ రామాయణ్‌రాయ్ (కొత్త కాంగ్రెసు)పై 226-179 ఓట్లతో ఓడించారు.

కొత్తకాంగ్రెసు సభ్యుడు శ్రీ పూర్ సింగ్ మృతి కారణంగా ఈ ఉపఎన్నిక జరిగింది.

మైసూరు అసెంబ్లీలో తీవ్ర గందరగోళం

ప్రతిపక్ష సభ్యుల ధరణ: లాలంగా చర్చ జరగకుండానే సమావేశం వాయిదా

బెంగుళూరు, డిసెంబర్ 23— పరిహద్దు సమస్యపై చర్చ జరపడానికి ఏర్పాటు చేయబడిన మైసూరు అసెంబ్లీ అత్యవసర సమావేశం, కొందరు సభ్యుల ధరణ మూలంగా ఎట్టి చర్చ లేకుండానే రేపటికి వాయిదా పడింది.

మహాజన్ కమిషన్ నివేదికను ప్రధాని పార్లమెంటుకు సమర్పించిన సందర్భంగా ఆ విషయంపై చర్చ జరపడానికి ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడింది. ప్రతిపక్ష సభ్యులు కొందరు సభలో ధరణ ప్రారంభించి చర్చ జరగడానికి అవరోధం కల్పించారు.

మొదట ఒక గంటసేపు సమావేశం జరిగింది. పేపర్ సభ్యులకు పంపిణీ చేసినప్పటికి పరిశీలించ లేకపోగా నేటిపాయం త్రంగాలు గంటలపేట స్పీకర్ సభను రేపు మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం ప్రారంభం కాగానే ప్రత్యేక అత్యవసర సమావేశం ఏర్పాటుచేయవలసిన అవసరం కనబడుతుందేమోనని మహాజన్ ఏకీకరణ సమితి సభ్యులు సభలో స్పీకర్

(మిగతా 3 వ పేజీలో)

సూర్యరశ్మితో పనిచేసే హీటర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— దూర్కాలోని తమ పరిశ్రమల కేంద్ర పరిశోధనా సంస్థ సూర్యరశ్మితో పనిచేసే పెద్ద హీటర్ రూపొందించింది.

అనుమతులు, హోటళ్ళు వంటగదులకు వేడినీటి అవసరాలను ఈ హీటర్ తీర్చగలదని పారిశ్రామిక శాస్త్రీయ పరిశోధనా మండలి విడుదల చేస్తోన్నది.

140 లీటర్ల నీటిని వేడిచేయగల హీటరును ఉత్పత్తిచేయడానికి రెండు కంపెనీలు లైసెన్సులు ఇచ్చారు. ఇప్పుడు ఈ హీటరు 600 లీటర్ల నీటిని వేడిచేయగలదు.

శీతాకాలంలో ఉదయం పూట 55 డిగ్రీల సెంటిగ్రేడు. సాయంత్రం పూట 50 డిగ్రీలవరకు వేడిచేస్తుంది.

ఈ హీటరులో సూర్యకిరణాలను కేంద్రీకరించడానికి అద్దం అరేర్పరచి, ఒక ట్యాంకు వుంటాయి. దీనిని నిర్మించడం చాలా తేలిక అని పరిశోధకులు పేర్కొన్నారు.

బిల్లాగ్రామ్ సంఘటనలపై న్యాయమూర్తి దర్యాప్తు

టూనాల్, డిసెంబర్ 23— ఏర్పాగ్రామంలో గత సోమవారం నాడు జరిగిన సంఘటనలపై మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఒకరు దర్యాప్తు జరుపుతారు.

ఈ విషయాన్ని రాష్ట్ర విధాన సభలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. పి. శుక్లా ప్రకటించారు.

హైదరాబాద్, డిసెంబరు 23— ఉమ్మడి పరిశ్రమల (సర్వీసెస్) ఇన్సిట్యూట్ ఆధ్వర్యాన ఈ నెల 29,30 తేదీలలో ఇక్కడ రబ్బరు పరిశ్రమలపై గోష్ఠి జరుపుకుంటుంది.

గోష్ఠి కొనసాగేకాలంలో రబ్బరు పరిశ్రమలలో ఉత్పత్తి అవుతున్న రబ్బరు వస్తువుల ప్రదర్శనాన్నికూడా నిర్వహిస్తారు.

లారీ బోల్తాపడి ఐదుగురి మృతి

కొత్తగూడెం వద్ద దుర్ఘటన

కొత్తగూడెం, డిసెంబర్ 23— ఇక్కడికి 35 కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్-ఎల్లందు రోడ్డుపై నిన్న వేకువజామున జరుగుతున్న లారీ బోల్తాపడగా అయిదుగురు మృతి చెందినట్లు. 12 మంది గాయపడినట్టు నేడిక్కడ అధికారిక్యవర్తమానం తెలిపింది.

వారిలో నలుగురు అక్కడికక్కడే మరణించారు. గాయపడినవారిని ఎల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. గాయపడినవారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

లఘు పరిశ్రమలకు కల్పించిన సౌకర్యాలు

సరుగా వినియోగించుకొనడంలేదని కేంద్రమంత్రి శ్రీ దినేష్‌సింగ్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 23— లఘుపరిశ్రమల అభివృద్ధి ఇప్పటివరకూ మందకొడిగా సాగడానికి కారణమని, అలాగే ఆర్థిక వ్యవస్థపై ఈ రంగం పట్టుక్కగా తయారైనదని ప్రజలలో అభిప్రాయం ఏర్పడానికి అదే కారణమని కేంద్ర పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు అన్నారు.

పరిశ్రమల సంస్థల సమాఖ్య 10 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం తగిన సానుకూలమైన పరిస్థితులను అవలంబిస్తుందని స్వయం పోషక స్థాయికి చేరడానికి లఘుపారిశ్రామిక రంగమే సమర్థవంతమైనదని అయన అన్నారు. గ్రామీణాభివృద్ధి పల్లె ఎదుర్కొంటున్న లఘుపరిశ్రమల రంగం సంబంధించి అందుబాటులేకపోతున్నందుకు విచారం ప్రకటించారు. పరిస్థితులు అవకాశ ప్రత్యేకమైన సమయాన్ని పొందలేకపోతున్నదని అన్నారు. రంగానికి ప్రత్యేక "పథకం" కావాలని ఆయన సూచించారు. పరిశ్రమల నిర్వాహకులు, పరిశ్రమ నిధితోడ్పాటు ఇవ్వవలసిందిగా మంత్రి విమర్శించారు.

పోషక స్థాయిని చేరుకునేందుకు అవేదిపోయి చిన్న పారిశ్రామికరంగం కొల్పోయి. రాయితీ పైపులు చూస్తాన్నా

వృద్ధికి ప్రభుత్వం కొరింది.

విధానం రూపొందించిన దన్నారు. పరవతి సౌకర్యాలు ఎక్కువ చేస్తున్నాం. సాంకేతిక మార్కెటింగ్ సహకారం అందిస్తున్నాం. ప్రత్యేకసహాయం చేస్తున్నామని అయన అన్నారు.

మూడో సదుకుల కొరతను ప్రస్తావించి అయన నూతన సంవత్సరంలో లఘు పరిశ్రమలకు ఈ కొరత తీరగలదని హామీ ఇచ్చారు.

లఘు పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ నెవాల్కర్, అభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక విధాన ప్రకటన చేయాలని కోరారు. లఘు పరిశ్రమలరంగం అభివృద్ధికి ప్రత్యేక చట్టం తేవాలని శ్రీ నెవాల్కర్ కోరారు.

ఇప్పటిమాదిరే ఇకముందుకూడా తక్కెర బట్టలు, పొగాకు, ఎర్రెత్ మంత్రం పథకాలుచేసే పద్ధతి కొనసాగించాలని మద్రాసు రాష్ట్ర దాన్యం వ్యాపారులసంఘం ప్రభుత్వం కోరింది.

ఒరిస్సా శాసనసభ అత్యవసర సమావేశం

అవినీతి ఆరోపణలపై విచారణ కోరుతూ గవర్నర్‌కు అయిదు ప్రతిపక్షాల విజ్ఞప్తి

పూరి, డిసెంబరు 23— రాష్ట్ర శాసనసభ అతత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఒరిస్సా అసెంబ్లీలోని అయిదు ప్రతిపక్ష పార్టీల నాయకులు గవర్నర్ డార్టర్ అన్వారీకి సంయుక్తంగా ఒక లేఖ వ్రాశారు.

మిశ్రమ ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షమైన జనకాంగ్రెసు, స్వతంత్ర పార్టీల ప్రతినిధి కూడా అయిదుగురితోపాటు విజ్ఞప్తి చేశారు.

దీనికి అకుల వ్యవహారాలలో వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణకు కమిషన్‌ను నియమించడాన్ని తమ అభ్యర్థనపై చర్చించడానికి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు సూచించారు.

1970 డిసెంబర్ 24 గురువారం
శ్రీ సాధారణనామ సంవత్సర మార్గశిర శు॥ ద్వాదశి
ఏకాదశి: రా॥ 8-18 స్వాతి: రా॥ 6-32
వర్జ్యం: రా॥ 1-17 నుంచి 2-55 వరకు

1970 డిసెంబర్ 25 శుక్రవారం
శ్రీ సాధారణనామసంవత్సర మార్గశిర శు॥ ద్వాదశి
త్వాదశి: రా॥ 8-16 విశాఖ: రా॥ 7-08
వర్జ్యం: రా॥ 11-07 నుంచి 12-43 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

సాహిత్యంలో అశ్లీలం

సాహిత్యంలో అశ్లీలం వుండవచ్చునా? ఇది చిరకాలంగా విమర్శకులను, ప్రభుత్వాలను కూడా వేధిస్తున్న ప్రశ్న.

దీనికి సమాధానం చెప్పడానికి ముందు ఏది అశ్లీలం, ఏది కాదు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఈ పని చేయవలసింది సహృదయులైన పాఠకులు, విమర్శకులే కాని ప్రభుత్వాధికారులు కాదు; న్యాయస్థానాలుకూడా కావు

సుప్రసిద్ధుడైన బెంగాలీ కవి, నవలా రచయిత, విమర్శకుడు అయిన శ్రీ బుద్ధదేవ బోసు రచించిన "రాత్ భొరే బృష్టి" అనే నవల అశ్లీలమైనదని ఇటీవల కలకత్తాలో అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నిర్ణయించి రచయితకు రెండువందల రూపాయల జరిమానా, లేకపోతే ఒక నెల జైలు శిక్ష విధించారు. ఈ వార్త సాహిత్యప్రియులకు విజంగా ఆందోళనకరమైనది.

ఈ సందర్భంలో ముఖ్యంగా జ్ఞాపకం వచ్చే సంఘటనలు రెండు వున్నాయి: ఒకటి జేమ్స్ జాయిస్ నవల "యులిసెస్"పై నిషేధం. అది 1922లో వెలువడినప్పుడు దాని కాపీలను న్యూయార్క్ పోస్టల్ శాఖవారు దహనం చేశారు. 1923లో దాని రెండవ ఎడిషన్ ప్రతులను స్వాధీనం చేసుకున్నారు.

మరొక సంఘటన డి. హెచ్. లారెన్స్ నవల "లేడీ చాటర్లీస్ లవర్"కు సంబంధించి వెలువడి దాన్ని కూడా బ్రిటిష్ ప్రభుత్వం మొదట నిషేధించింది. ఈ రెండు సందర్భాలలోను కూడా సుప్రసిద్ధులైన బ్రిటిష్ రచయిత లనేకులు జాయిస్, లారెన్స్‌ల నవలలు అశ్లీలమైనవి కావని. వాటిని నిషేధించడం అన్యాయమని తీవ్రంగా ఆక్షేపణలు చేస్తూ ప్రకటనలు చేశారు.

"యులిసెస్"పై అమెరికాలో నిషేధం 1933 వరకు తొలగిపోలేదు. "లేడీ చాటర్లీస్ లవర్"పై 1960 వరకు నిషేధం కొనసాగింది. 1959లో అశ్లీల ప్రచురణల చట్టానికి జరిగిన సవరణలను ఆధారంచేసుకుని పెన్‌గ్విన్ సంస్థ లారెన్స్ నవల కేసులో గెలిచింది.

దురదృష్టవశాత్తు ఇండియాలో అశ్లీలంగా వున్నవనే పేరుతో కొన్ని నిజమైన సాహిత్యపు విలువలు కలిగిన గ్రంథాలపై నిషేధం కొనసాగుతున్నది. శ్రీ బుద్ధదేవ బోసు రచనపై నిషేధం కూడా ఈ కోవకు చెందినదేనని పలువురు ప్రఖ్యాత బెంగాలీ రచయితలు అభిప్రాయపడుతున్నారు.

అశ్లీలం పేరుతో నిషేధించవలసి వస్తే కోణార్క్ దేవాలయాన్ని పడగొట్టి బంగాళాఖాతంలోనికి త్రోసివేయాలి. ఖజురాహో శిల్పాలను ధ్వంసంచేయాలి. దక్షిణాదిన గల పెక్కు ప్రసిద్ధ దేవాలయాలను నేలమట్టం చేయాలి. మనకు వారసత్వంగా వచ్చిన చిత్రకళా ఖండాలలో పెక్కింటిని భూగర్భంలో పాతిపెట్టాలి.

ఇంతేకాదు. అశ్లీలంగా వున్నవనే కారణాన మన ప్రబంధాలను, పురాణాలను దహనం చేయవలసి వస్తుంది. ఒకప్పుడు కొన్ని ప్రబంధాలను ముద్రించినందుకు గాను వావిళ్ళవారిపై కేసుపెట్టడం జరిగింది కూడా. ఈ విధంగా కేసులు పెడుతూపోతే పూర్వపు సంస్కృత సాహిత్యంలో గాని, ప్రాంతీయ వాఙ్మయాలలో గాని మనకు మిగిలేది చాలా తక్కువ. ఉదాహరణకు జయదేవుని "గీత గోవిందం" వంటి మందరకావ్యం కూడా నిషిద్ధమైపోతుంది.

శ్రీ బోసు సవల విషయమై యు ఎస్. బి. వార్తా సంస్థ ప్రముఖ రచయితలతో చేసిన ఇంటర్వ్యూలలో ఒక్క శ్రీ తారాశంకర్ బెనర్జీ మాత్రమే భిన్నాభిప్రాయం వెలిబుచ్చారు. రచయిత ఏది వ్రాస్తే అది వ్రాయకూడదని, అసభ్య శృంగారాన్ని వర్ణించే రచనను నిషేధించే హక్కు ప్రభుత్వానికి వున్నదని ఆయన అంటున్నారు.

నిజమే కాని, సాహిత్యంలో ఏది అసభ్యమో, ఏదో కాదో నిర్ణయించవలసింది పండితులు, విమర్శకులే కాని ప్రభుత్వాలు మాత్రం కావు. 1966లో పెన్‌గ్విన్ సంస్థపై కేసులో లారెన్సు నవల అసభ్యమైనది కాదని పలువురు సాహిత్యవేత్తలు చెప్పిన సాక్ష్యాన్ని పురస్కరించుకుని బ్రిటిష్ ప్రభుత్వం దానిపై నిషేధాన్ని తొలగించింది

నిజమైన సాహిత్యానికి నిషిద్ధమైన దేదీ లేదు. మొత్తం మానవజీవితం దానికి ఇతివృత్తం. రమ్యమైనది, జుగుప్సితమైనది కూడా సాహిత్యంలో సమానంగా ఆదరణీయాలని ప్రాచీన సంస్కృతాలంకారికులే అంగీకరించారు. కైఫియత్ నీతిలో ఏమోగాని, హైందవ ధర్మం ప్రకారం సాహిత్యంలో శృంగారం నిషిద్ధం కాదు. రచయిత పాఠకులలో కేవలం పాశవిక ప్రవృత్తిని రెచ్చగొట్టడానికే శృంగార వర్ణన చేశాడా, లేక ఒక ఉదాత్త ప్రయోజనాన్ని ఆశించి, మానవ మనస్తత్వ విశ్లేషణ కోసం చేశాడా అన్నది చూడాలి ముఖ్యంగా శ్రీ బుద్ధదేవబోసువంటి అగ్రశ్రేణి రచయితలు కేవలం అసభ్యతను అసభ్యతకోసమే వర్ణిస్తారని విశ్వసించడం కష్టం. అటి రచయితలపట్ల ఉదారదృష్టితో నిబంధనలను వర్తింపజేయకపోతే సాహిత్యానికే తీరని అపచారం జరుగుతుంది.

సోల్జెనిట్సిన్ పట్ల తీవ్ర విమర్శ

సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన రష్యన్ రచయిత

మాస్కో, డిసెంబర్ 23— సాహిత్యంలో 1970 నోబెల్ బహుమతి పొందిన సోవియట్ రచయిత అలెగ్జాండర్ సోల్జెనిట్సిన్‌ను తొలి రచయిత, సోవియట్ రచయితల సంఘం కార్యదర్శి మైఖేల్ అలెగీన్ తీవ్రంగా విమర్శించారు.

సోవియట్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ, సోల్జెనిట్సిన్ సోవియట్ వ్యతిరేక కరపత్రాలు ఉయాడుచేస్తున్నారని రష్యాలో జైలు శిక్షపొందిన సోవియట్ వ్యతిరేక రచయితలతో చేతులు కలుపుతున్నారని అలెగ్జిన్ విమర్శించారు.

సోవియట్ ప్రజలకు, పార్టీకి వ్యతిరేకంగా రచిస్తున్నారని ఆయన ఆరోపించారు.

పోలెండ్ ప్రధాని సిరాంకివిజ్‌కు కూడా ఉద్వాసన?

ఆత్యయికి నీతి రద్దు

వార్సా, డిసెంబర్ 23— కడచిన వారం ప్రక్షోభనల సందర్భంగా తీవ్ర హత్యలు చెలరేగిన పార్టీకి రెండు దినాలు పెజీ చేసి తిరిగి కిందికి పోయిన సంఘటనలు పోలెండ్‌లో అందరికి ముందు దేశీయాపితంగా ప్రకటించిన ఆత్యయికస్థితి నిన్న రాత్రి ఎత్తివేశారు.

పోలిష్ పార్లమెంట్ (డియెట్) నేడు సమావేశం కానున్నది. ఈ సమావేశంలో ప్రభుత్వం పెద్ద విధానమార్పులు ప్రకటించనున్నదని తెలుస్తున్నది

ప్రభుత్వంలోను, పోలిష్ కాన్సర్‌లోను, పెద్దమార్పులు రానున్నట్లు పార్లమెంటరీ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం ప్రధానిగా వున్న జోసెఫ్ సిరాంకివిజ్‌ను పదవినుంచి తొలగించనున్నట్లు కూడా తెలుస్తున్నది.

దేశవ్యాప్తిలో ఆధ్యయనం చేసేందుకు పోలెండ్ ఐక్యపరచుట ప్రభుత్వంలోని మూడు పార్టీలు—వర్కర్స్‌పార్టీ, పెజెంట్స్ పార్టీ, డెమొక్రాటిక్ పార్టీలు నిన్న సమావేశమైనాయి

బీహార్ కొత్త కాంగ్రెస్ ఎం.ఎల్.ఎరాజీనామా

పాట్నా, డిసెంబరు 23— బీహార్ కొత్త కాంగ్రెసు శాసనసభా పార్టీ కార్యదర్శిగా శ్రీ కరిందండ్ భగత్ నేడు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా అర్పించారు.

కొత్త కాంగ్రెస్ ప్రజల ఆశలను తీర్చడంలో విఫలమైనదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

(పెంది వార్తా సంస్థ ఎ. ఎస్. పి. బ్యూరో చీఫ్‌కు ప్రొంటోయస్‌పిలోను ఇటుగు రోజులలో బ్రెజిల్ పిడివిలోలని అధికారులు ఆదేశించారు.

ఇండియా తన స్వాతంత్ర్యాన్ని ఎలా కోల్పోయింది?

బ్రిటిష్ వారు ఇండియాకు స్వాధీనం చేసుకున్న తదితరం ప్రసంగ తర్కితలోనే సహజా అతిసీతమైనదేమో! అది దురాశ, కుతర్కం, మోసం, విశ్వాసద్రోహం, అంతర్గొందితనం అనిపిస్తే, వంకన. విద్రోహం, బూటి దోపిడీ—ఒకటేమిటి? మానవుడు తోటి మానవుని విషయంలో చేయగల నేరాలన్నింటి తోనిండివుంది. ఇండియాలో మొదటగా లాలా మోసి, ఇక్కడి తమ సామ్రాజ్యానికి పునాదులు వేసిన బ్రిటిష్‌వారు దాదాపుంది తమ సమాజంలో అతమ వర్గాలనుంచి ఎన్నికచేయబడినవారే వీరు విద్యాగంధ శూన్యులు. అల్లరి చిల్లరగా పెరిగినవారు. మొరటుగా వ్యవహరించే అతకాయులు. సాధ్యమైనంత త్వరగా, వీలైనంత హేయంగా సొమ్ము చేసుకోవడమే వీరి ఏకైక జీవితలక్ష్యం. ఈ సామ్రాజ్య పంపాసకుడైన రాజ్యపు క్లబ్ ఈ వర్గానికి చెందినవారే వంటి వాడు.

ఈ చరిత్ర సంకలనం పండిత్ సుందర్ లాల్ తాను వ్రాసిన "హూ ఇండియా లాస్ట్ హిస్ ఫ్రీడం" అన్న గ్రంథంలో చక్కగా వివరించాడు. 1929 లో శ్రీ సుందర్ లాల్ వ్రాసిన హిందీ గ్రంథం మొదటి భాగానికి ఇది ఇంగ్లీషు అనువాదం. అది ప్రచురించబడిన వెంటనే తాన్న బ్రిటిష్‌వారు నిషేధించారు. అయితే, ఈ నిషేధం విధించే నరికి ఆ గ్రంథం రెండు వేల ప్రతులలోను వదిహేడు వందలు అమ్ముడుపోయాయి. ఆ గ్రంథం ఎంతగా పంచలనం కలిగించిందీ ఈ రచయితకు తెలుసు ఎందువల్లనంటే, ఆ సమయంలో ఈ రచయిత హిందీ ప్రాంతాల పర్యటనలో వుండడం జరిగింది. అవి నిషేధించబడిన కొత్త రోజులలో దాని మాతృకను కూడా చదివే అవకాశం ఈ రచయితకు కలిగింది దానిలోని సత్యత, నిజాయితీ, నిర్భీకత్వం ఈ రచయితను ముగ్ధుని చేశాయి బ్రిటిష్‌వారు మన దేశాన్ని పరిపాలిస్తూ వుండగా, అలాంటి రచన చేయడం నేరంగా ఎంతైనా సాహసమే

మాతృకలోని అక్షరాలను అనువాదం కూడా సంతరించుకోవడం విశేషం. హిందీ గ్రంథానికి వున్నంత ప్రాధాన్యం ఇంగ్లీషు అనువాదానికి కూడా వుండడం మరొక విశేషం.

కాని, శ్రీ సుందర్‌లాల్ చెప్పిన కథకు రెండవ వైపుకూడా వున్నదని ఇప్పుడు చెప్పకపోవడం, మన సమాజంలో కుళ్ళు లేకపోతే చేలాది బ్రిటిష్ కుహకులు కాని నైపుణ్యులు కాని మన సొమ్ముతోనే, మన సిపాయిలతోనే ఇండియాను జయించి వుండేవారు కాదు, పదిహేడవ శతాబ్దం నాటికి ఇండియా తన సమైక్యాన్ని, తన స్వరూపాన్ని, తన చారిత్రను, తన పురోగామినశక్తిని, తన వైశిష్ట్యాన్ని కోల్పోయింది ప్రసంగంలో సంబంధం లేకుండా కేవలం ఏకాకిగా జీవిస్తూ వొకానొకప్రాధాన్యాన్ని అది నిర్వహించింది. మతపరమైన వైవిధ్యం ప్రాముఖ్యాన్ని అది మరచిపోయింది తుహకులు, ఇతర అయుధాలలో వచ్చిన మార్పులను అది గ్రహించలేకపోయింది.

ఒక్కమాటలో—ప్రసంగాన్ని తీర్చిదిద్దడానికి అయుధమైన మారిన శక్తుల ప్రభావాన్ని అది గుర్తించలేకపోయింది. ఇందులో అది చెల్లించిన మూల్యం ఎన్నో వారంతో కన్నీటితో, వరాధవాలతో రెండు శతాబ్దాల పారతంత్ర్యానైజ్యం.

కాని సమీప గతం నుంచి ఇండియా గుణపాఠం నేర్చుకున్నదా? నేర్చుకున్నట్లు కనిపించదు ఎందువల్లనంటే విచ్ఛిన్నకరమైన పోకడలు దేశంలో తిరిగి తలఎత్తుతున్నాయి. స్వార్థ సమన్వయాలతో అంతర్గత పోరాటాలు అడుగుపెట్టాయి మన జాతీయ స్వభావంలోనే ఒక విధమైన సంక్షోభం కొనసాగుతున్నది. దీన్ని సకాలంలో విరోధి ఉపయోగిస్తే, "హూ ఇండియా లాస్ హిస్ ఫ్రీడమ్ వర్ ది సెకండ్ టైమ్" అని మరొక మందర్ లాల్ వ్రాయవలసి వస్తుందేమో!

How India Lost Her Freedom by Pandit Sunderlal. Popular Prakashan. 35c, Tardeo Road Bombay-34 Rs 36.

డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో ఉత్తీర్ణులైన కేడెట్ల సైనిక వందనాన్ని స్వీకరిస్తున్న దక్షిణ ప్రాంత సేనాని లెఫ్టినెంట్ జనరల్ బెవూర్

లిబియాలో విదేశీ బ్యాంకుల జాతీయకరణ

కయిరో, డిసెంబర్ 23— లిబియాలోని విదేశీ బ్యాంకు లన్నింటిని లిబియాలో విప్లవ సమితి నిన్న జాతీయం చేసింది

ఈ బ్యాంకులలోని షేర్లన్నింటిని ప్రభుత్వం స్వాధీనపరచుకుంటుంది. వీటి మాజీ యజమానులకు నష్టపరిహారం చెల్లిస్తుందని ఇక్కడ సమితి ప్రకటించింది.

అయిదు లిబియన్ బ్యాంకులను "యూనియన్ బ్యాంక్" క్రింద ఏకీకరణ చేస్తారు

లీబియా కంపెనీల పెట్టుబడులలో 60 శాతం ప్రభుత్వం అధీనంలో వుంటాయి.

ఫిరంగిపురం సమితిలో 20 హరిజనవాడల నిర్మాణం

గొల్లపాలెంలో 'బ్రహ్మానందరెడ్డి నగరు'కు

గుంటూరు జిల్లా కలెక్టరుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు డిసెంబరు 23—

గుంటూరు జిల్లా ఫిరంగిపురం సమితికి చెందిన 33 పంచాయతీలకు గాను 20 పంచాయతీలలో హరిజనవాడలను నిర్మించడం జరుగుతున్నదని మొన్న ప్రెసిడెంటు శ్రీ ఒద్దుల కోటిరెడ్డి వెల్లడించారు.

ఫిరంగిపురం పంచాయతీ సమితికి చెందిన రేపూడి కిచారు గొల్లపాలెం హరిజన కాలనీకి గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మొన్న శంకుస్థాపన చేశారు

జహీరాంగ సభకు గుంటూరు జిల్లా సర్పంచుల యెయ్యూనీ శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ తుహాన బాధితులు సహాయార్థం అయిదు వేల ఇండను కిటారని, వీటిలో క్రిస్టియన్ మిషనరీస్ వారి సహాయంతో వెయ్యి బైహాలను నిర్మించారని తెలియజేశారు.

ఫిరంగిపురం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఒద్దుల కోటిరెడ్డి మాటాడుతూ ఈ బ్రహ్మానందరెడ్డి నగరంలో 7.20 ఎకరాలలో పంద ఇండ్లు నిర్మించగలవన్నారు.

కాసవపద్యులు శ్రీ వానిలాల్ గోపాల కృష్ణయ్య అంధ్ర ఇంజనీరింగ్ లూకరని చర్చించారు ఈ కాలనీకి అర లక్ష వంతాలు చేసేందుకు తారి బాధ్యతను కొనియాడుతూ ప్రజల శ్రమదానంద్వారా కాలనీని నిర్మించుకోవలసినదిగా సూచించారు.

ఎ. ఇ. ఎల్. సి అధ్యక్షులు శ్రీ స్మిత్ హెన్నర్ తమ ఉపన్యాసంలో ఈ కాలనీని నిర్మించడానికి తగు ప్రదేశాన్ని ఎన్నుకొన్నందుకు అధికారులకు ఆనరికారులకు అభినందనలు తెలిపారు.

జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రసంగిస్తూ గుంటూరు జిల్లాలో మూడు పథకాలు హరిజన, గిరిజనులకు ఇండ్లు కట్టే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మూడు వందల గ్రామాలలో పది వేల గృహాల నిర్మాణం జరుగగలదని ఈగాలనీల నిర్మాణంలో అనేక ప్రజాహిత సంస్థలు సహకరిస్తున్నాయని వివరిస్తూ, వచ్చే మార్చిలోగా ఈ కాలనీ పూర్తి కావలసిన ఆవశ్యకతను వెలిబుచ్చారు.

రెవరెండ్ లాంప్రెస్ ఎ. సి కాలేజ్ వైస్‌ప్రిన్సిపాల్ డాక్టరు ఎస్. పాకర్, శ్రీ కె. అబ్రహం కూడా సభలో ఉపన్యసించారు.

రేపూడి పంచాయతీ సర్పంచ్ శ్రీ టి. జయరామరెడ్డి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసినది.

పాకిస్తాన్ అధ్యక్షుడు

మరొక అయిదేండ్లు యాహ్యాఖాన్ కొనసాగవచ్చునట

న్యూఢిల్లీ డిసెంబర్ 23— ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ మరొక అయిదేండ్లపాటు పాకిస్తాన్ అధ్యక్షుడుగా వుండాలని మూడింట రెండువంతుల రాజకీయ పరాలు విశ్వసిస్తున్నట్లు "పాకిస్తాన్ అబ్జర్వర్" వ్రాసింది

దేశంలో ప్రథమ జనరల్ ఎన్నికలను నిర్వహించినందుకు యాహ్యాఖాన్‌ను అభినందిస్తూ ఆ పత్రిక ఈ విషయమై ఆధ్యక్షపదవి షేక్ రహ్మాన్, టుబోలు తగిన సూచనలు చేయవచ్చునని వ్రాసింది.

జాతీయ జనసమితికి, రాష్ట్రీయ జనసమితులకు ఎన్నికలు పూర్తికావడంతో పరిశీలనలు వెలువడినంత ప్రెసిడెంట్ పదవికి ఎన్నిక జరగవచ్చు.

కరిగి యాహ్యాఖాన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైతే, మార్షల్ లా అధికారులనుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అధికారం బదిలీ కావడానికి, రాజ్యాంగ నిర్ణయ సభకు ప్రెసిడెంట్ అనుమతి కోసం వేచి వుండనక్కర లేదు

నూతన పరిస్థితికి తగినట్టుగా లీగల్ ఆర్డరును అధికరించవచ్చు

అపోలో-14 యాత్రలో చంద్రగాములు జరిపే సాహస కృత్యాలు

వాషింగ్టన్, డిసెంబర్ 23 —అపోలో-14 చంద్రగాములు చంద్రగోళంపై దిగి [illegible] గంటలపాటు రాత్రంతా వుండి వున్న 120 కిలోల ఎత్తుగల శిలానికి ఎక్కడాలి తలసుంచి రెండు చక్రాల బండిని లాక్కొంటూ పోతారు.

శిఖరంమంచి 14.15 డిగ్రీలు లోతైన లోయ వుంటుంది. అక్కడ చంద్రగోళం పుట్టినకాలానికి చెందిన రాళ్ళు పుంటాయని పరిశోధకులు భావిస్తున్నారు

విన్న ఇక్కడ జరిగిన ఒక పరిశీలనల సమావేశంలో చంద్రగోళయాత్ర గురించి డైరెక్టర్ వెర్నర్ లీ వివరించారు.

ఈ యాత్రలో జరిపే మొదటి సంధానంలో చంద్రి ప్రకంపనలు ఉల్కాపాతం. అయస్కాంత క్షేత్రాలు రేడియో పనీ మున్నగు పరిస్థితులపై శాస్త్రీయ సమాచారాన్ని ఏర్పాటు లేదా అంతకుపైగా పంపగల అణువాత్రతో ఎటిపేసే పరిశోధన చేస్తారని శ్రీ లీ వివరించారు.

బూనారి మోడ్యూల్ లో 8 గంటలు విశ్రాంతి తీసుకొన్న తరువాత జరిపే సంధానాలలో చంద్రమండల లక్షణ పరిశోధన జరుగుతాయి.

అపోలో-14 దిగిన చోటుకు అరమైలు దూరంలో వున్న శ్రేణిలో అంచులు పరిశోధకుల గమ్యం.

చంద్రునిపై విశాంతి స్థలంలో లూనా ఖోడ్ పిడిది

మాస్కో, డిసెంబర్ 23 — నేటినుంచి ఆనవరి 7వ తేదీ వరకు చంద్రోపరితలంలో లూనోఖోడ్ ఒక విశ్రాంతి స్థలంలో విడిది చేసింది.

నేటి నుంచి ఆనవరి 7వ తేదీ వరకు చంద్రగోళంలో రాత్రివేళ.

ఎనిమిది చక్రాలుగల ఈ స్వయం చలిత చంద్రశకటం నవంబరు 17వ తేదీనచంద్రోపరితలంపై దిగింది అప్పటినుంచి 35 రోజుల తరువాత అక్కడ ఒకరాత్రి రెండు సగళ్ళు గడిపింది.

చంద్రునిపై రాత్రి సమయం అంటే మనకు 14 రోజులతో సమానం.

రెండవరాత్రి గడిచేముందు లూనోఖోడ్ చంద్రోపరితలంపై 1710 మీటర్లు నడిచింది. దిగిన చోటుకు 1970 మీటర్ల దూరంలో వుంది.

హైదరాబాదు, డిసెంబరు 23 — తెలంగాణా ప్రజా కాంగ్రెస్ పేరిట కొత్తగా ఏర్పాటైన కార్మిక సంఘానికి ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి పచ్చేనెల రెండవతేదీన ప్రారంభోత్సవం చేస్తారు ఈ కార్మిక సంఘ అధ్యక్షుడు, కార్యదర్శులుగా మజ్దూర్ శ్రీ ఎం. గోపాలం దాదాపు, కె. కిషోర్‌దత్తు నియమితులయ్యారు.

బీహార్ నక్సలైట్లచే నాలుగు గెరిల్లా మండలాల ఏర్పాటు

రాష్ట్ర కమిటీ ప్రకటన

కలకత్తా డిసెంబర్ 23— బీహార్‌లో తాము "గెరిల్లా మండలాలను ఏర్పరచినట్లు, వీటిలో గత కొన్ని వారాలుగా సర్వోదయ వాయిదు పనిచేస్తున్న మహాపారి అన్న ప్రాంతం కూడా వున్నది నక్సలైట్లకు చెందిన రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) కమిటీ చెప్పుకుంటున్నది.

మిగిలిన మూడు మండలాలు: దల్భాంగా, సూరజ్‌గర్ రాంలీ ఈ మండలాలన్నిటా "వర్గశత్రువుల నిర్మూలనా కార్యక్రమం ఒక ఉద్యమంగా సాగుతున్నట్లు" ఆ పార్టీ చెప్పుకున్నది.

రాష్ట్ర కమిటీ ఇటీవల సమావేశమై ఒక తీర్మానం చేసింది సమావేశం ఎక్కడ జరిగింది తెలియదు. మహాపారి ప్రాంతంలో పోరాటం "పాయుధులైన శత్రువులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం" సారంభించే దశకు చేరుకున్నట్లు ఆ తీర్మానంలో వుంది

ఏడు వేల మాటలుగల సుదీర్ఘమైన తీర్మానం ఆనిః ఇందులో ప్రధానంగా పార్టీ అధ్యక్షుడు శ్రీ చారు మజూందార్‌పై విమర్శ వుంది ఆయన "అతివాద అవకాశవాదం" అనుసరిస్తున్నారని "మా: అలోచనావిధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించింది

ఆరు జిల్లాలకు చెందిన గెరిల్లామండలాలలోని తమకు రైతులలో ఎక్కువ మందిని "తటస్థ పరచడం జరిగినట్టు ఆ తీర్మానంలో వుంది.

మహాపారి ప్రాంతంలో రైతులతను దివాళాలను తామే పరిష్కరించుకుంటున్నారని, గెరిల్లాలకు రక్షణ కల్పిస్తున్నారని, శత్రువులైన, వారి ఏజెంట్లపైన దాడి చేస్తున్నారని, గెరిల్లా చర్యలకు ఆర్థికంగా సహాయపడుతున్నారని అందులో వుంది.

కొన్ని ప్రాంతాలలో, భూస్వాములను దిగ్బంధించిన ప్రాంతాలలోని రైతాంగం దళిత రైతులందరి స్వాధీనం వసూలుచేసి, వాటిని పార్టీకి అప్పగిస్తున్నారని అందులో వుంది

"దాంగే విద్రోహులు ప్రారంభించిన అహింసాయుత ఆక్రమణ సత్యాగ్రహం అకస్మాత్తుగా ఉపసంహరించుకున్న తరువాత" గెరిల్లా ఉద్యమం తీవ్రమైనట్టు అందులో వుంది.

జపాన్ కంపెనీతో ఇండియా ఒప్పందం

పెట్రోలియం నిధుల సముద్రంలో సర్వేకోసం

టోక్యో డిసెంబర్ 23 — సముద్రగర్భంలో పెట్రోలియం నిధులకోసం సర్వే చేయడానికి ఒప్పందం పరికరాలను ఎగుమతిచేయడానికి 10 కోట్ల 98 లక్షల 75 వేల రూపాయల మేరకు ఇండియాతో ఒప్పందంచేసుకున్నట్లు జపానులోని ప్రముఖ వ్యాపార సంస్థలు తెలిపాయి. ఇవి పూర్తి వివరాలు తెలియలేదు.

భారత పెట్రోలియం రిసాయన పరిశ్రమల మంత్రిత్వశాఖతో ఒప్పందం [illegible] ఆ పరికరాలు కొనేటట్లు ఈ పరికరాలు కొనేటట్లు సముద్రంలో ఉపయోగిస్తారు.

మిత్సుబిషి సంస్థ 1972 ఆరంభ నాటికి పరికరాన్ని నిర్మిస్తుంది

ఏడు అడుగుల 80 అడుగుల లోతు నీళ్ళ నిర్మాణక పరికరాలకు అనుకూలం కల్పించగల ఈ పరికరాలు కొనేటి సముద్రంలో ఉపయోగిస్తారు.

మిత్సుబిషి సంస్థ 1972 ఆరంభ నాటికి పరికరాన్ని నిర్మిస్తుంది

దేశాభ్యున్నతికి ప్రజా దీక్ష

జమ్మూ సభలో ప్రధాని ఇందిరాగాంధీ

జమ్మూ డిసెంబర్ 23 — భాగ్యవంతమైన దేశ నిర్మాణానికి కలసి పనిచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రజలను ఉద్బోధించారు.

ఇక్కడ ఒక పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ, సమైక్యతను కాపాడవలసిన అవసరాలను వక్కాణించారు. దేశ ఆర్థికాభివృద్ధి, మత, రాష్ట్ర, భాషాపరమైన విభేదాలను అధిగమించవలసి వుందని అన్నారు.

దేశ సమగ్రతకు, రాష్ట్రాలు కాని, రాష్ట్రాలు కాని ప్రమాదం చేయడానికి జరిగే వేర్పాటువాదాన్ని ప్రభుత్వం సహించదని ప్రధాని హెచ్చరించారు.

దేశంలో కొన్ని ప్రాంతాలలో చెలరేగుతున్న ప్రాంతీయ ఉద్యమాలను ప్రస్తావిస్తూ, ఇవి ప్రజలమధ్య వున్న పరిస్థితులను, అభివృద్ధి గాంచిన దేశాలు సైతం ఎదుర్కొంటున్నాయని అన్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రి కుమారుని అరెస్టు

అసెంబ్లీలో కరపత్రాలు విసరినందుకు

లక్నో డిసెంబర్ 23— ఉత్తరప్రదేశ్ శాసనసభ ప్రేక్షకుల గ్యాలరీనుంచి కరపత్రాలను వేసిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ప్రభా నారాయణ్ కుమారుడు శ్రీ అరవిందసింగ్‌ను నిన్న అరెస్టు చేశారు.

1970 వ సంవత్సరపు విద్యార్థుల అల్లర్లను సంహరించాలని కోరుతూ అయన కరపత్రాలను వేశారు.

తూర్పు మండలం లీగ్ ఛాంపియన్స్

క్రికెట్ నాకౌట్‌లో పాల్గొనడానికి అవకాశం

మద్రాసు డిసెంబర్ 23 — రంజీ ట్రోఫీ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో తూర్పు మండలంలో అగ్రస్థానంలో వచ్చిన రెండు జట్లు రంజీ సీజన్ నుంచి నాకౌట్ పోటీలలో పాల్గొనవచ్చు

క్రికెట్ కంట్రోలు బోర్డు కార్యక్రమాల నిర్వహణ కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై ఈ ప్రతిపాదనను అమలు జరిపినట్లయితే నిర్ణయించే అక్కడ పరిస్థితులు అనిశ్చితి అంగీకరించి వున్నవి జరిపింది.

బీహార్ నక్సలైట్లచే నాలుగు గెరిల్లా మండలాల ఏర్పాటు

రాష్ట్ర కమిటీ ప్రకటన

కలకత్తా డిసెంబర్ 23— బీహార్‌లో తాము "గెరిల్లా మండలాలను ఏర్పరచినట్లు, వీటిలో గత కొన్ని వారాలుగా సర్వోదయ వాయిదు పనిచేస్తున్న మహాపారి అన్న ప్రాంతం కూడా వున్నది నక్సలైట్లకు చెందిన రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) కమిటీ చెప్పుకుంటున్నది.

మిగిలిన మూడు మండలాలు: దల్భాంగా, సూరజ్‌గర్ రాంలీ ఈ మండలాలన్నిటా "వర్గశత్రువుల నిర్మూలనా కార్యక్రమం ఒక ఉద్యమంగా సాగుతున్నట్లు" ఆ పార్టీ చెప్పుకున్నది.

రాష్ట్ర కమిటీ ఇటీవల సమావేశమై ఒక తీర్మానం చేసింది సమావేశం ఎక్కడ జరిగింది తెలియదు. మహాపారి ప్రాంతంలో పోరాటం "పాయుధులైన శత్రువులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం" సారంభించే దశకు చేరుకున్నట్లు ఆ తీర్మానంలో వుంది

ఏడు వేల మాటలుగల సుదీర్ఘమైన తీర్మానం ఇందులో ప్రధానంగా పార్టీ అధ్యక్షుడు శ్రీ చారు మజూందార్‌పై విమర్శ వుంది ఆయన "అతివాద అవకాశవాదం" అనుసరిస్తున్నారని "మా: అలోచనావిధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించింది

ఆరు జిల్లాలకు చెందిన గెరిల్లామండలాలలోని తమకు రైతులలో ఎక్కువ మందిని "తటస్థ పరచడం జరిగినట్టు ఆ తీర్మానంలో వుంది.

మహాపారి ప్రాంతంలో రైతులతను దివాళాలను తామే పరిష్కరించుకుంటున్నారని, గెరిల్లాలకు రక్షణ కల్పిస్తున్నారని, శత్రువులైన, వారి ఏజెంట్లపైన దాడి చేస్తున్నారని, గెరిల్లా చర్యలకు ఆర్థికంగా సహాయపడుతున్నారని అందులో వుంది.

కొన్ని ప్రాంతాలలో, భూస్వాములను నిర్బంధించిన ప్రాంతాలలోని రైతాంగం దళిత రైతులందరి స్వాధీనం వసూలుచేసి, వాటిని పార్టీకి అప్పగిస్తున్నారని అందులో వుంది

"దాంగే విద్రోహులు ప్రారంభించిన అహింసాయుత ఆక్రమణ సత్యాగ్రహం అకస్మాత్తుగా ఉపసంహరించుకున్న తరువాత" గెరిల్లా ఉద్యమం తీవ్రమైనట్టు అందులో వుంది.

జపాన్, భారత దౌత్యవ్యవహర్త

"నిజలింగప్ప నుంచి ఎట్టి ప్రతిపాదన అందలేదు"

ప్రజాస్వామ్య పార్టీల ఫ్రంట్ ఏర్పాటు పట్ల స్వతంత్రపార్టీ సుముఖమేనని మసాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పనుంచి తనకు ఎట్టి ప్రతిపాదనలు అందలేదని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ మసాని చెప్పడంతో ప్రజాస్వామ్య పార్టీలతో ఫ్రంటును గురించి పాత కాంగ్రెస్ చేస్తున్న యత్నాల విషయంలో సందేహాలు పొడచూపుతున్నాయి.

పొత్తుకు సంబంధించిన వివరాలపై అయా పార్టీల నాయకులు తమ సహచరులతో చర్చలు జరుపుతున్నారని శ్రీ నిజలింగప్ప పన్న ఎత్తికా గోష్ఠిలో చేసిన ప్రకటనపై ఆ పార్టీ అధ్యక్షుడు అట్లు అనటంవల్ల ప్రతిపాదనలు తమకు అందనందువల్ల తాము సంప్రతింపులు జరపడం గాని, శ్రీ నిజలింగప్పకు జవాబు ఇవ్వవలసిన అవసరంగాని లేదని శ్రీ మసాని ఒక ప్రకటనలో విశదపరచారు.

స్వతంత్ర పార్టీ రూపొందించిన నిర్మాణాత్మక ప్రతిపాదనల ప్రాతిపదికపై ఎన్నికల పొత్తు రూపొందించాలని లేదా తమ స్వంత ప్రతిపాదనలు చేయాలని శ్రీ మసాని శ్రీ నిజలింగప్పకు సూచించాడు. ఏ విషయం ముందాసలో జనవరి 13వ తేదీన జరిగే సమావేశంలో జనవరి రెండవ వారంలో జరగవచ్చు.

అసెంబ్లీ ఏర్పాటును గురించి మంత్రి వర్గం ఒకటి రెండులో నిర్ణయం గైకొనగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

కనీసపు కార్యక్రమం

ఎస్. వి. డి. లోని రాష్ట్రాలు ఈవరకే కనీసపు కార్యక్రమాన్ని రూపొందించాయని, దానికి తుదిమెరుగులు దిద్దవలసి ఒకటి రెండు రోజులలో ప్రతికలకు విడుదల చేయగలరని ఆయన అన్నాడు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎస్.వి.డి. లోని రాష్ట్రాలు—ఎస్. ఎస్. పి. జనసంఘ్, పాతకాంగ్రెసు, స్వతంత్ర, జనతా—గాక ఇ. డి. ఫార్వర్డ్ (మంబూరం), బోడో పి. ఎస్. పి.లు బలపరుస్తున్నాయి.

ఉపాధ్యాయుల విడుదలకు మంత్రివర్గం నిర్ణయం

బీహార్ కొత్తమంత్రివర్గం నెటిరాత్రి సమావేశమై నవంబర్ 10 నుంచి సమ్మె చేస్తున్న కాలేజి అధ్యాపకులపై కేసులను ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది.

రాష్ట్రంలో జైళ్ళలో వున్న ఉపాధ్యాయులందరిని విడుదల చేయడానికి కూడా మంత్రివర్గం నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశాలలో ఫలహారాలకు స్వస్తి

ఇకమంచి మంత్రివర్గం సమావేశాలకు ఫలహారాలు పెట్టరాదని మంత్రివర్గం నిర్ణయించింది.

శ్రీ రామానంద తివారీ నేడు పత్రికల వారితో మాట్లాడుతూ ఇదివేపటి అనవసరపు వ్యయమని, అందువల్ల ఈ అలవాటికి స్వస్తి చెప్పాలని నిర్ణయించామని అన్నారు.

బీహార్ ఎస్. ఎస్. పి. అధ్యక్షుని హఠాత్తు రాజీనామా

కొత్త మంత్రివర్గం ఏర్పాటుకు శ్రీ కర్పూరీ ఠాకూర్ ఆహ్వానించడం ద్వారా గవర్నర్ "రాజ్యాంగబద్ధంగా" వ్యవహరించారని బీహార్ ఎస్. ఎస్. పి. రైట్వింగ్ శ్రీ ఉపేంద్ర వర్మ పేర్కొన్నారు.

శ్రీ ఎ. పి. శర్మ వ్యాఖ్య

అసెంబ్లీలో తమ మెజారిటిని రుజువు చేసుకోనడానికి శ్రీ బోలా పాస్వాన్ శాస్త్రి నాయకత్వాన్ని అదు పార్టీల సంఘటనను గవర్నర్ ఆగు వ్యక్తి విస్మరించారని కాంగ్రెసు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ విమర్శించారు.

"ఆకలి చావుల వార్త నిజంకాదు"

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23— వరంగల్ జిల్లాలో గత నవంబర్‌లో ఆకలి చావులు సంభవించినట్లు వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవికాలు, నిరాధారాలని జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ నేడొక పత్రికా ప్రకటనలో అండించారు.

ములుగు తాలూకాలోని బూడుగూడెం గ్రామానికి చెందిన టి. మల్లయ్య అన్నారోగి అని, 1970 మార్చినెలలో వికలాంగుడై మరణించారని, 1970 నవంబర్‌లో మరణించినట్లు చెప్పడం సరికాదని ఆయన అన్నారు.

మల్లయ్య భార్య, ఆరుగురు పిల్లలు నవంబర్‌లో ఉపరితిత్తులకు సంబంధించిన అంటువ్యాధిపోకి మరణించారని, ఆ వ్యాధి వల్ల ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎనిమిది మంది తనివోయారని ఆయన చెప్పారు.

ఈ వ్యాధి వ్యాపించగానే తగిన వైద్య సహాయం చేయబడిందని ఆయన వివరించారు.

వ్యవసాయం కోసం 1970 ఆగస్టునుంచి ఇస్తున్న ఋణాలు మల్లయ్య మరణించి వున్నందువల్ల అతనికి ఇచ్చే ప్రసక్తిలేదని ఆయన అన్నారు.

మైసూరు అసెంబ్లీలో గందరగోళం

(1 వ పేజీ తరువాయి)

అనంతముందు ధరణ ప్రారంభించారు. మహాజన్ కమిషన్ నివేదికను పార్లమెంటులో సమర్పించడంద్వారా ప్రధాని మైసూరు రాష్ట్రానికి అన్యాయం చేయలేదని మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యుడు శ్రీ బి. బి. నాయక్ చెప్పాడు.

సుమారు 15 నిమిషాలపాటు సమావేశం వాయిదా పడిన తరువాత తిరిగి తమ స్థానాలలో కూర్చొనడానికి మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యులు అంగీకరించారు.

మొదట సమావేశం ప్రారంభంకాగానే గ్యాలరీలో మంచి వినాదాలు, ప్రతివినాదాలు వినవచ్చాయి.

మరాఠీ పీఠంతోనో లేక కన్నడం పీఠంతోనో చేసిన వినాదాలన్నింటిని రికార్డు నుంచి తొలగించవలసిందిగా స్పీకర్ శ్రీ కోత్వాల్ ఆదేశించారు.

వినాదాలు ఇస్తున్నందుకు అడుగుడు వ్యక్తులను శాసనసభ రక్షకభటులు గ్యాలరీ నుంచి బయటకు పంపించారు. స్పీకర్ ముందు మహారాష్ట్ర ఏకీకరణ సమితికి చెందిన నలుగురు శాసనసభ్యులు "ధరణ" జరిపారు. వినాదాలిచ్చారు.

తీవ్రమైన కేకలు, గర్జింపుల మధ్య 15 నిమిషాలపేపు సభ వాయిదా పడిన తరువాత సభ్యులు "ధరణ" అనిన తరువాత తమ తమ సీటులలో కూర్చవలసిందిగా స్పీకర్ ఆదేశించారు.

"ధరణ"ను విరమిస్తే తెలుపుతూ స్పీకర్ ప్రకటన కిందికూర్చున్న శ్రీ వసంత్ పాగ రాజు అనే సభ్యుడుకూడా తరువాత తన సీటులోవచ్చి కూర్చున్నాడు.

అసలు ఈ ప్రత్యేక సమావేశం ఎందుకు జరిపారో తనకు తెలియడంలేదని శ్రీ వసంత్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశాడు. ఈ సమావేశం "రాజ్యాంగ విరుద్ధమైనది"ని ఆయన అన్నాడు.

మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యులు ధరణ విరమించిన తరువాత కొద్దిసేపు సభ ప్రశాంతంగా వున్నది.

ప్రతిపక్ష నాయకులుగా ఎన్నికైన శ్రీ సిద్దవీరప్పను అభినందించిన తరువాతి, తీర్మానాన్ని ప్రతిపాదించ వలసిందిగా స్పీకర్ ముఖ్యమంత్రిని కోరారు. అయితే వెంటనే శ్రీ వి. జి. గంగాధర (ఎ. ఎస్. పి) శ్రీ వసంత్ నారాజ్ (ఇండిపెండెంట్) లేచి పెద్దగా మాట్లాడుతూ మహాజన్ కమిషన్ నివేదికను అమలు జరపాలని కొరుకున్న తీర్మానాన్ని ఇవివరకే చేశామని. ఇ వే దికను పార్లమెంటును సమర్పించినందుకు నిరసన తెలపడమే ఇప్పుడు చేయవలసిన పని అని ఇందుకొరకు మంత్రివర్గంతోసహా పదవులందరూ రాజీనామా చేయాలని అన్నారు.

సరిహద్దు సమస్య, కావేరి జలాల సమస్య తేలేవరకు సమావేశాలను తాత్కాలికంగా రద్దు చేసి వుంచాలని పి. ఎస్. పి. వాయకుడు శ్రీ శివన్న సూచించారు.

కేంద్రం, శాసనసభను విశ్వసించే నిందని, అందువల్ల కేంద్రంనుండి నిరసన సూచకంగా మంత్రివర్గం, ఇతర సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేయాలని ఆయన కోరారు.

తన రాజీనామా లేఖను తమలోని ఇతర సభ్యుల రాజీనామా లేఖలను తన దగ్గరే పుచ్చుకున్నానని. వాటిని సమర్పించడానికి తాను సిద్ధమేనని ఆయన చెప్పారు.

సభ్యులు తమ అభిప్రాయాలను చర్చ సందర్భంలో చెప్పవచ్చునని, తీర్మానం ప్రతిపాదనకు అవకాశమివ్వవలసిందని స్పీకర్ సూచించారు. అయితే శ్రీ గంగాధర్, శ్రీ నారాజ్ తమ స్థానాల నుంచి లేచి స్పీకర్ ఆసనంవున్న వేదికపై చేరుకున్నారు. సభనుంచి ఉపసంహరించుకోవలసిందిగా స్పీకర్ వారిని ఆదేశించారు. వారు అంగీకరించలేదు. స్పీకర్ ఒక గంటసేపు సమావేశం వాయిదా వేశారు.

నాలుగు గంటలకు తిరిగి సమావేశం కాగానే ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ బంగారప్ప కూడా ధరణ ప్రారంభించారు. సభ కార్యక్రమాలు, ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగడానికి అవకాశపరచవలసిందని స్పీకర్ వారిని విజ్ఞప్తి చేశారు. ధరణ విరమించడానికి నిరాకరించారు. స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు.

"వేర్పాటు ధోరణులను ఏమాత్రం సహించము"

జమ్మూ బహిరంగసభలో ప్రధాని హెచ్చరిక

జమ్మూ, డిసెంబర్ 22—

భారత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి జరిగే ఎట్టి ప్రయత్నాన్ని అయినా సహించబోమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జమ్మూ, కాశ్మీర్‌లో విచ్ఛిన్నకర శక్తులను హెచ్చరించారు.

రాత్రి శాసనసభలోవుండి రాజ్యాంగ విచ్ఛిత్తి జరిపే ఏ ప్రయత్నాన్ని సహించి వూడకోబోమని ఆమె స్పష్టం చేశారు.

జనవరి ఎన్నికలలో పోటీ చేయడానికి అల్లుల్లా వాయకత్వానగల వేర్పాటువాదపు ప్లెబిసైట్ ఫ్రంట్ చేస్తున్న వత్తిడికాలు గురించి ప్రస్తావించి ఆమె ఇలా అన్నారు.

"రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేటిమీద రాజ్యాంగంద్వారానే అసెంబ్లీలో ప్రవేశించడానికి కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. మనం రాజ్యాంగాన్ని తిరగవ్రాయడం జరగదు. అందువల్ల వేర్పాటు ధోరణులను ప్రోత్సహించే వత్తిడులను వేటిని సహించబోము."

ప్రధాని పదవిని స్వీకరించిన తరువాత శ్రీమతి ఇందిరా గాంధి జమ్మూలో ఉపన్యాసమివ్వడం ఇదే ప్రథమం.

ఆమెకు అంతకుముందు జమ్మూపొదులు ఘనమైన స్వాగతమిచ్చారు.

జమ్మూలో ఆమె మూడు రోజుల పర్యటన ప్రారంభించారు.

హిమాలయ పాదములలో నివిడి దేశ సరిహద్దులను అప్రమత్తతతో కాపాడుతున్న రక్షణ దళాలను ఆమె నివాళి అర్పించారు. వీరనై వికలు ప్రతి సందర్భంలోను ధైర్య సాహసాలను ప్రదర్శిస్తున్నారని ఆమె ప్రశంసించారు.

విన్న లంచ్‌లో పరిహద్దు స్థావరాలను సందర్శించిన శ్రీమతి గాంధి మనం ఇవివరకటి కంటె బలంగా వున్నామని నమ్ముతున్నానని అన్నారు.

కాశ్మీర్ ప్రాంతంకంటె వెనుకబడివున్న జమ్మూ ప్రాంతం ఇబ్బందులను గురించి ప్రస్తావించి దాటివి గజేంద్రదాస్కర్ కమిషన్ పరిశీలించిందని, ఆ కమిషన్ సిఫారసులను పెట్టిందని అన్నదే అమలుజరపడం కూడా పూర్తి అయిందని ఆమె అన్నారు.

జమ్మూ ప్రాంతానికి ఇతరప్రాంతాలతో రైల్వే లైనును కలుపుతారని ఆమె చెప్పారు.

దానికి తోడు చెనాని హైదరీ ప్రాజెక్టు పూర్తికావడంతో ఈ ప్రాంతం సమస్యలు కొంతవరకు తీరగలవని ప్రధాని అన్నారు.

భారతదేశ ప్రగతిని గురించి సమీక్షించే సందర్భంలో స్వాతంత్ర్యానికి ముందు ఇక్కడి నెలకొనివున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకోవాలని ఆమె అన్నారు.

దేశంలో ఉద్యోగావకాశాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కాయకష్టులా కృషి చేస్తున్నదని. అయితే సమస్యను పూర్తిగా పరిష్కరించడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చునని ఆమె అన్నారు.

ప్రణాళిక ప్రకారం అన్ని పనులు సక్రమంగా జరిగినాగాని, విద్యావంతులైన యువకులందరికీ ఉద్యోగాలు చూపడం ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదని ఆమె అన్నారు.

ఇతరదేశాలలోవలె విద్యార్థులు స్వయంగా ఉపాధి కల్పించుకోవాలని ప్రధాని సూచించారు.

విద్యార్థులైన యువకులు ప్రారంభించే పథకానికి సహాయం చేయవలసిందిగా జాతీయ బ్యాంకులకు ఆదేశించినట్లు ఆమె చెప్పారు.

సోషలిజం నినాదంకో త్తకాదని, ఈనాటి విప్లవభావాలు గాంధి, నెహ్రూల విధానాలలో కనబడుతాయని ఆమె అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో ప్రధాని చర్చలు

బహిరంగసభలో ఉపన్యసించిన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ ఇంటికి వెళ్ళి మాజీ ఎ. సి. సి. అధ్యక్షులు శ్రీ వయ్యిద్ మీర్ ఖాసిం, మాజీ పి. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ త్రిలోచన దిరీలతో చర్చలు జరిపారు.

కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, కేంద్ర స్టేట్ మంత్రి శ్రీ టిమ్మహాతా, శ్రీ మంగారామ్‌కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రధాని చర్చించినట్లు తెలుస్తున్నది.

సాహిత్యంలో అశ్లీలం

బెంగాలీ సాహితీవేత్తల విభిన్నాభిప్రాయాలు

కలకత్తా డిసెంబరు 23—

అసభ్యమైన రచనచేరాలను ఆరోపణపై కోర్టు ప్రముఖ బెంగాలీ నవలా రచయిత బుద్ధదేవ్ బోసుకు శిక్ష విధించింది.

ఇందువల్ల సాహిత్యంలో అసభ్యత అంటే ఏమిటి అనే విషయంపై అందరి దృష్టి మరొకసారి కేంద్రీకృతమైనది. ఈ సంచలనాన్ని పురస్కరించుకుని యు. ఎన్. ఐ. వార్తాసంస్థ సాహిత్యంలో అశ్లీలంపై ప్రముఖ బెంగాలి సాహితీవేత్తల అభిప్రాయాలను సేకరించింది.

రచయితకు శిక్ష విధించడమే పరిణామయితే కాళిదాసు రచనలు, షేక్‌స్పియర్ రచనలు బాలవరకు వెలికివచ్చేవేకావని. తత్ఫలితంగా మన సాహిత్యం ఎంతో పేదదిగా వుండేదని 66 సంవత్సరాల వయస్సుగల ప్రసిద్ధ బెంగాలి నవలా రచయిత శ్రీ ఆనంద శంకర్ రాయ్ అన్నారు. మాజీ ఐ. సి. ఎస్. అధికారి అయిన ఈయన 60 గ్రంథాలకు పైగా వ్రాశారు.

"తన యిష్టప్రకారంగా ప్రతివాడు వ్రాయడానికి అంగీకరించరాదు"ని జ్ఞానపీఠ్ బహుమతి గ్రహీత అయిన శ్రీ తారాశంకర్ బెనర్జీ అన్నారు, శతాధిక గ్రంథకర్త అయిన శ్రీ బెనర్జీ వయస్సు 73 సంవత్సరాలు.

కాలేజీపూర్ యూనివర్సిటీ అధ్యక్షుడు గాను, అమెరికాలో విజిటింగ్ ప్రొఫెసర్‌గాను పనిచేసిన శ్రీ బుద్ధదేవ్ బోసు వయస్సు 61 సంవత్సరాలు. ఆయన కవి గాను, వ్యాసకర్తగాను, నవలా రచయితగాను పేరుప్రఖ్యాతులు సంపాదించారు. ఆయన వ్రాసిన "రాత్ బోరే బ్రిష్టి (తెల్లవార్లూ కురిసిన వర్షం)" అసభ్యంగా వున్నదని ఇండియన్ పీనల్‌కోడ్ 292 వ సెక్షన్ కింద ఆయనకు కలకత్తా అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు రెండు వందల రూపాయలు జరిమానా, చెల్లించకపోతే నెల రోజుల సాధారణ శిక్షను విధించారు.

"సాతకుని మనస్సులో పిడమైన లైంగిక వాంఛలను రెచ్చగొట్టడమే లక్ష్యంగా ఉద్దేశపూర్వకంగాసాహిత్యంలో అసభ్యతనుప్రవేశపెడితే, ప్రభుత్వాలు అలాంటివాటిని వ్యతిరేకంగా చర్య తీసుకొంటాయి. ఇలాంటి కేసులు ప్రపంచ తరిలలో ఎన్నో జరిగాయి. ఇండియాలో కూడా ప్రభుత్వం అలాంటి అధికారాన్ని చెలాయిస్తే అని శ్రీ బెనర్జీ అన్నాడు. అది అన్యాయంకాదని నా అభిప్రాయం".

శ్రీ బెనర్జీ కాని, శ్రీ రాయ్‌కాని ఈ నవలను చదవనందున దాని మంచిచెడు లను గురించి వారు అభిప్రాయం చెప్పలేమన్నారు.

నిజమైన రచయిత మానవ జీవితాన్ని యథాతథంగా తన రచనలో ప్రతిబింబించడానికి ప్రయత్నిస్తాడని, ఆ సందర్భంలో తన రచన సాంఘిక, నైతిక ప్రమాణాలను పాటిస్తున్నదా లేదా అని ఆలోచించడని శ్రీ ఆనంద శంకర్‌రాయ్ అన్నారు.

"నేను అసభ్యమైనది రేపు సరైనదిగానే కనిపించవచ్చు. మానవుని అభిప్రాయాలు యుగయుగానికి మారిపోతాయి. అందువల్ల సాహిత్యంపై ఎలాంటి నిర్బంధాన్ని విధించినా, అదింపేకాగల"దని 58 సంవత్సరాల వయస్సుగల ప్రసిద్ధ గ్రంథకర్త విమల్ మిత్రా అన్నారు. అసభ్యంగా వున్నన్ను అరోపణపై తమ యన గ్రంథాలు కొన్ని నిషేధించబడ్డాయి.

సాహిత్యాన్ని అశ్లీలం అనే కొలబద్దతో చూడరాదని ఆయన అన్నారు. సాహిత్యం రెండు రకాలని సాహిత్యం, సాహిత్యేతరమని, ఒక గ్రంథం సాహిత్యం కిందకు వస్తే, అది ఎన్నటికీ అసభ్యంగా వుండదని, సాహిత్యేతరమైనదే అభ్యంతరకరంగా వుంటుందని ఆయన చెప్పారు. సాహిత్యేతరమైనది ఎంతో కాలం నిలవదని ఆయన అన్నారు.

యు. పి. అసెంబ్లీలో ప్రభుత్వానికి మరొక విజయం

ప్రతిపక్షం తీర్మానం ఓటమి

లక్నో, డిసెంబర్ 23— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బలాబలాల పరీక్షలో ఎస్. వి. డి. ప్రభుత్వంనేడు ప్రతిపక్షంపై మరొకవిజయం సాధించింది.

ఉత్తరప్రదేశ్ యూనివర్సిటీ సవరణ బిల్లు సెలెక్ట్ కమిటీకి అనుమతి తెలుపుతూ ప్రతిపక్షాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని అసెంబ్లీ 223-134 ఓట్ల తేడాతో త్రోసివేసినది.

డిసెంబర్ 7వ తేదీన అసెంబ్లీ సమావేశం ప్రారంభమైనప్పటినుంచి ప్రతిపక్షం ఓడిపోవడం ఇది మూడవసారి.

హరిజనులకు హైకోర్టులో న్యాయాధికారి పదవి

హైదరాబాద్, డిసెంబర్ 23— శ్రీ కె. రామస్వామి రాష్ట్ర హైకోర్టు రెండవ అదనపు ఎడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించిన తేదీనుంచి ఈ నియామకం అమలులోకి వస్తుంది.

ఒక హరిజనుడు హైకోర్టులో న్యాయాధికారిగా నియమింపబడడం ఇదే ప్రథమం.

వీటి పనులను పరిశుద్ధంగా వుంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర జలకలుషిత నివారణ సంస్థ కార్యదర్శి కోరారు.

మధ్యంతర ఎన్నికలపై ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పత్రికగోష్ఠి తరువాత ప్రధాని శ్రీనగర్ వెళ్ళారు

ప్రధాని శ్రీనగర్ వచ్చినప్పుడు ఆమెకు సైనిక, పౌర అధికారులు స్వాగతం చెప్పారు.

"తన యిష్టప్రకారంగా ప్రతివాడు వ్రాయడానికి అంగీకరించరాదు"ని జ్ఞానపీఠ్ బహుమతి గ్రహీత అయిన శ్రీ తారాశంకర్ బెనర్జీ అన్నారు, శతాధిక గ్రంథకర్త అయిన శ్రీ బెనర్జీ వయస్సు 73 సంవత్సరాలు.

కాలేజీపూర్ యూనివర్సిటీ అధ్యక్షుడుగాను, అమెరికాలో విజిటింగ్ ప్రొఫెసర్‌గాను పనిచేసిన శ్రీ బుద్ధదేవ్ బోసు వయస్సు 61 సంవత్సరాలు. ఆయన కవిగాను, వ్యాసకర్తగాను, నవలా రచయితగాను పేరుప్రఖ్యాతులు సంపాదించారు. ఆయన వ్రాసిన "రాత్ బోరే బ్రిష్టి (తెల్లవార్లూ కురిసిన వర్షం)" అసభ్యంగా వున్నదని ఇండియన్ పీనల్‌కోడ్ 292 వ సెక్షన్ కింద ఆయనకు కలకత్తా అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు రెండు వందల రూపాయలు జరిమానా, చెల్లించకపోతే నెల రోజుల సాధారణ శిక్షను విధించారు.

"సాతకుని మనస్సులో పిడమైన లైంగిక వాంఛలను రెచ్చగొట్టడమే లక్ష్యంగా ఉద్దేశపూర్వకంగాసాహిత్యంలో అసభ్యతనుప్రవేశపెడితే, ప్రభుత్వాలు అలాంటివాటిని వ్యతిరేకంగా చర్య తీసుకొంటాయి. ఇలాంటి కేసులు ప్రపంచ తరిలలో ఎన్నో జరిగాయి. ఇండియాలో కూడా ప్రభుత్వం అలాంటి అధికారాన్ని చెలాయిస్తే అని శ్రీ బెనర్జీ అన్నాడు. అది అన్యాయంకాదని నా అభిప్రాయం".

శ్రీ బెనర్జీ కాని, శ్రీ రాయ్‌కాని ఈ నవలను చదవనందున దాని మంచిచెడు లను గురించి వారు అభిప్రాయం చెప్పలేమన్నారు.

నిజమైన రచయిత మానవ జీవితాన్ని యథాతథంగా తన రచనలో ప్రతిబింబించడానికి ప్రయత్నిస్తాడని, ఆ సందర్భంలో తన రచన సాంఘిక, నైతిక ప్రమాణాలను పాటిస్తున్నదా లేదా అని ఆలోచించడని శ్రీ ఆనంద శంకర్‌రాయ్ అన్నారు.

"నేను అసభ్యమైనది రేపు సరైనదిగానే కనిపించవచ్చు. మానవుని అభిప్రాయాలు యుగయుగానికి మారిపోతాయి. అందువల్ల సాహిత్యంపై ఎలాంటి నిర్బంధాన్ని విధించినా, అదింపేకాగల"దని 58 సంవత్సరాల వయస్సుగల ప్రసిద్ధ గ్రంథకర్త విమల్ మిత్రా అన్నారు. అసభ్యంగా వున్నన్ను అరోపణపై తమ యన గ్రంథాలు కొన్ని నిషేధించబడ్డాయి.

సాహిత్యాన్ని అశ్లీలం అనే కొలబద్దతో చూడరాదని ఆయన అన్నారు. సాహిత్యం రెండు రకాలని సాహిత్యం, సాహిత్యేతరమని, ఒక గ్రంథం సాహిత్యం కిందకు వస్తే, అది ఎన్నటికీ అసభ్యంగా వుండదని, సాహిత్యేతరమైనదే అభ్యంతరకరంగా వుంటుందని ఆయన చెప్పారు. సాహిత్యేతరమైనది ఎంతో కాలం నిలవదని ఆయన అన్నారు.

లోపభూయిష్ఠమైన తూర్పు జర్మన్ ట్రాక్టర్లు

ఇబ్బందులలో వున్న టీచర్లకు సహాయం

చండీగఢ్, డిసెంబర్ 22— లోపభూయిష్ఠమైన తూర్పు జర్మన్ ట్రాక్టర్లను తిరిగి ఇచ్చివేసి రైతులకు వాటి ధరను తిరిగి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పంజాబ్ ప్రభుత్వం కోరింది.

పంజాబ్ వ్యవసాయ మంత్రి శ్రీ రాధాకృష్ణన్ పత్రికలవారితో మాట్లాడుతూ ఈ ఏడాది పంజాబ్ రైతులకు సేకరించిన ట్రాక్టర్లన్నీ లోపభూయిష్ఠంగానే వున్నవని అయన అన్నారు.

ఈ ట్రాక్టర్లు తరచుగా చెడిపోవడానికి కారణం వాటిలో "నాసిరకం ఉక్కు" ఉపయోగించడమేనని పంజాబ్ ఇంజనీర్లు చెప్పారని అయన అన్నారు.

24 న కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశం

మధ్యంతరం ఎన్నికలపై తుది నిర్ణయం గైకొనగలదని రాజకీయ పరిశీలకుల భావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 20—

కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశాన్ని వచ్చే గురువారం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశంలో లోకసభ మధ్యంతరం ఎన్నికల సమస్యను గురించి చర్చించ గలరని అనుకుంటున్నారు.

దేశంలో రాజకీయ పరిస్థితి పరిణితిలోనికి రావడానికి ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో ఇటీవల జరిగిన ఉపఎన్నికల పార్టీలోము. బెంగుళూరు మున్సిపల్ ఎన్నికలలో విజయాల దృష్ట్యా లోకసభకు మధ్యంతరం ఎన్నికల సమస్యను గురించి పరిశీలించగలరని అనుకుంటున్నారు.

దిరోగారాయి మంత్రివర్గం పడిపోయిన తర్వాత బీహార్‌లో రాజకీయపరిస్థితిగురించి కొత్తకాంగ్రెసును చెలిస్తేదారి పార్టీ నాయకత్వం సమస్యను గురించికూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

ఇది ఇలా ఉండగా ఇంకా తమ నియోజకవర్గాలకు వెళ్ళని కొంతమంది పార్లమెంట్ సభ్యులు వర్కింగ్ కమిటీ ఎటి విధ్యయం గైకొంటాందోనని తమ ప్రయాణాన్ని రాయిదా వేసుకొన్నారు

లోక సభకు మధ్యంతరం ఎన్నికలు ఏప్రిలలో పెట్టాలని సంకల్పిస్తే, ఈ విషయాన్ని కనీసం డిసెంబర్ ఆఖరు వారంలోనైనా నిర్ణయం గైకొనవలసి వుంటుందని రాజకీయ వర్గాల వారు చెబుతున్నారు.

పార్లమెంట్ రద్దుకు ఎన్నికలకు మధ్య కనీసం 40 రోజుల వ్యవధి అయినా వుండాలి.

పోలింగ్‌కు తగు ఏర్పాట్లు చేసుకొనడానికి ఎలెక్షన్ కమిషన్‌కు ఇంత వ్యవధి కావలసి వుంటుంది.

ప్రివిపర్సులను రద్దుకు సంబంధించిన కేసు సుప్రీం కోర్టు తీర్పు దృష్ట్యా పార్లమెంట్ ప్రత్యేక సమావేశం జరగాలని పార్లమెంటరీ వ్యవహారాల కార్యదర్శి సమావేశంలో పట్టుపడు గలిగా కోరాడు.

మధ్యంతరం ఎన్నికల సమస్యపై గురువారం నాడు వర్కింగ్ కమిటీ తుది నిర్ణయం గైకొనగలదని గుజరాత్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ శ్రీ బెల్జూంలెకూడా.

కాంతిలాల్‌షా నేడు అహమ్మదాబాద్‌లో చెప్పారు.

వర్కింగ్‌కమిటీ సమావేశానికి రావలసిందిగా తనకు ఢిల్లీనుంచి టెలిఫోన్ వచ్చినట్టు అయన చెప్పారు.

గుజరాత్ కొత్త కాంగ్రెసు లోకసభ ఎన్నికలకు సన్నద్ధమైనదని అయనన్నాడు.

రాష్ట్రానికి మధ్యంతరం ఎన్నికలు జరిగే అవకాశాలకలదా ? అని ప్రశ్నించగా, ఎన్నికలు జరిగితే అందుకు తమ పార్టీ సిద్ధమేనని శ్రీ షా సమాధానం చెప్పారు.

ఉప్పలగూడా వద్ద ఎన్. సి. సి. శిబిరం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23— జూనియర్ డివిజన్ ఎన్. సి. సి. బాలుర సమష్టి వార్షిక శిక్షణా శిబిరం నేడు ఉప్పలగూడా వద్ద ప్రారంభమయింది.

బాలురకు సైనిక శిక్షణ నివ్వడం, వారిలో శీలాన్ని, సహజీవన భావాలను పెంపొందించి, వారి కత్యి లక్షణాలను క్రమశిక్షణను అలవర్చడం ఈ శిబిరం యొక్క ముఖ్య లక్ష్యం.

ఈ శిబిరంలో ఇంట నగరాలనుంచి వచ్చిన వారిలో అరు వందలమంది క్యాడెట్స్ 18 మంది అధికారులు వుంటారు.

దలైలామా

పూనా, డిసెంబర్ 23— దలైలామా బెల్గాం వెళుతూ నేడిక్కడ వచ్చారు. అయితే, మైసూర్‌లో అల్లర్లు జరుగుతున్నందువల్ల అయన ఇక్కడ ఆగిపోవలసి వచ్చింది అయన రేపు ఉదయం విమానంలో బెల్గాంవెళతాడు.

గుంటూరు కోఆపరేటివ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకి డైరెక్టర్ల ఎన్నిక

గుంటూరు తాలూకా ప్రత్తిపాడు గ్రామ కాపురస్తుడు వెన్నపూస కొండారెడ్డి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

"నేను 23-12-70 వ తేదీన గుంటూరు కోఆపరేటివ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకికి జరిగే డైరెక్టర్ల ఎన్నికకు నల్లపాడు గ్రామంనుంచి 15-12-70 తేదీన నామినేషన్ దాఖలు చేశాను.

"నేను పదవ ప్రతిపాదించిన ఎన్నికలో పోటీ చేయదలుచుకొనలేదు. గుంటూరు కోఆపరేటివ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకి సభ్యులకు తెలియజేస్తున్నాను."

ఇట్లు,

వెన్నపూస కొండారెడ్డి.

"వ్యవహారిక భాషా వికాసం - చరిత్ర"

ఉత్తమ రచనలకు బహుమతుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి నిర్వహించిన ఉత్తమ గ్రంథం కథల పథకం క్రింద 1969-70 సంవత్సరానికి "వ్యవహారిక భాషా వికాసం-చరిత్ర" అను ఇరవై ఆర్థాలపై డాక్టర్ బుద్ధరాజు ర

జాతీయం చేసిన పెద్ద బ్యాంకులకు లాభాలు

వ్యయం పెరిగినప్పటికీ, ఆదాయం కూడా హెచ్చినట్టు రిజర్వ్‌బ్యాంకి నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

తక్కువ మొత్తాలు ఋణాలు తీసుకొనేవారి సంఖ్య పెరగడంవల్ల లెక్కల తనిఖీ వ్యయం పెరిగినప్పటికీ, జాతీయం చేయబడిన 14 బ్యాంకుల మొత్తం లాభాలు 1968 లో కంటె 1969 లో పెరిగాయి.

"కరెన్సీ, ఆర్థిక స్థోమత"లపై రిజర్వ్‌బ్యాంకి నివేదికవల్ల ఈ విషయం తెలుస్తున్నది.

1969 లో బ్యాంకుల ఆదాయం, వ్యయాలు, లాభాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియలేదు.

అయితే స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియా దాని ఏడు అనుబంధ సంస్థలకాపంబంధించి ప్రచురితమైన లెక్కలనుబట్టి చూడగా వాణిజ్య బ్యాంకుల ఆదాయం, వ్యయాలు 1969లో కంటె 1969కావే కొద్దిగా పెరిగి నట్లు కనబడుతున్నది.

వన్నుల అర్పు తీసివేయగా మిగిలిన స్టేట్ బ్యాంకి లాభాలు 1968 లో 6.02 కోట్లు వుండగా 1969 లో 6 42 కోట్లకు పెరిగింది.

అయితే ఈ పెరుగుదల వేగం కొద్దిగత వుంది 1968 లో ఈ పెరుగుదల వేగం 18 5 శాతం వుండగా 1969లో 14.3 శాతం వున్నది. 1968లో కంటె 1969 లో బ్యాంకుల ఋణాల పెరుగుదల నెమ్మదిగా జరగడమే దీనికి కారణం.

డిపాజిట్లపై చెల్లించిన వడ్డీ నిల్వంది వ్యయంకూడా 1968 లో కంటె 1969 లో తక్కువగా పెరిగింది. వడ్డీల చెల్లింపులో పెరుగుదల 17 శాతం నుంచి 16 శాతానికి పడిపోగా నిల్వంది వ్యయం పెరుగుదల 19.2 నుంచి 14 శాతానికి తగ్గింది. ఆ విధంగా బ్యాంకుల మొత్తం వ్యయం 1968 లో 27.8 శాతం పెరుగుదల నూదం శగా 1969 లో 14.8 శాతానికి తగ్గింది.

ఎం. ఎల్. ఎ. ల హాస్టల్‌లో వ్యభిచారిణి

మహారాష్ట్ర అసెంబ్లీలో మంత్రి వెల్లడి

నాగపూర్, డిసెంబరు 22. బొంబాయిలోని ఎం. ఎల్. ఎ. హాస్టల్‌వద్ద డిసెంబర్ రెండవ తేదీన ఒక స్త్రీని దారిలోని వట్టుకున్నారని రవాణాలు, రవాణా శాఖల మంత్రి శ్రీ విఠాల రావ్ శ్రీ అసెంబ్లీలో చెప్పారు.

శ్రీ ప్రతుగోంకర్ ప్రత్యుత్తరం తెచ్చిన ఒక పావధాన తీర్మానానికి జవాబిస్తూ ఎం.ఎల్.ఎ హాస్టల్ 418వ గదిలో ధూలియ జిల్లా పరిషత్ రవాణా కమిటీ చెయిర్మన్ చేరారని. తరువాతమూడురోజులకు ఆయన స్నేహితుడు ఒకరు 23ఏళ్ళ స్త్రీనిదారిలో అక్కడికి తెచ్చారని మంత్రి చెప్పారు.

"ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్‌లో అకాలీదళ్ చేరబోదు"

పంజాబ్ ముఖ్యమంత్రి స్పష్టీకరణ

చండీఘర్, డిసెంబర్ 22— పాత కాంగ్రెసు సూచించిన ప్రజాస్వామ్య పక్షాల సంఘటనలో చేరే ఉద్దేశం అకాలీదళ్‌కు లేదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్ వేడిక్కడ చెప్పారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ తనకు తెలిసినంతవరకు ఆ సంఘటనలో చేరవలసిందిగా అకాలీదళ్‌ను ఎవరూ కోరలేదని అన్నారు.

పంజాబ్ అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలలో అకాలీ అభ్యర్థి ఓడిపోవడానికి కారణం ఉన్నత స్థాయిలో విద్రోహం జరగడమేనన్న ఆరోపణను ఆయన ఖండించారు.

రాష్ట్ర మంత్రి శ్రీ టి. ఎస్. రియాస్తి, కానూనుమంత్రి సురేందర్ సింగ్ కైరాన్ ఈ విషయమై చేసిన ఆరోపణకు ఆధారం లేదని శ్రీ బాదల్ చెప్పారు.

విశ్రాంతి స్థలం కోసం లూనోఖోడ్ అన్వేషణ

మాస్కో, డిసెంబర్ 22— చంద్ర మండలంపై విశ్రాంతి సమీపిస్తూ వుండగా సోవియెట్ చంద్ర శకటం లూనోఖోడ్ .1 తాను విశ్రాంతి తీసుకొనడానికి తగిన స్థలం కోసం విస్తృత అన్వేషణ సాగించింది. ఈ సందర్భంగా అది ఒక విలం అంచుమీద పరిభ్రమించింది.

మూడున్నర గంటలపాటు జరిగిన కార్యక్రమంలో చంద్ర శకటం వలు పాట్లు వెనుకకు ముందుకు తిరిగింది. తాను విశ్రాంతికి పరిశీలించిన చోటు కోసం అన్వేషణ జరిపిందని టాస్ వార్తా సంస్థ వెల్లడించింది.

ఈ సందర్భంగా లూనోఖోడ్ మిత్రులు ఏడువాలు ప్రదేశాలలో కూడా నడిపిందని, 50 సెంటి మీటర్ల పరిమాణం గల రాళ్ళ మీద కూడా అది సులభంగా దొర్లగలిగిందని టాస్ పేర్కొన్నది.

ఈ కార్యక్రమంలో అప్రతిహత శకటం తన చుట్టూ వున్న చంద్రోపరితలాన్ని చూపే చిత్రాలను టెలివిజన్‌లో ప్రసారం చేసిందని టాస్ వివరించింది. శాస్త్రీయంగా ఆసక్తి కలిగించే కొన్ని రాళ్ళ చిత్రాలనులూనోఖోడ్ ప్రసారం చేసింది.

14 రోజులపాటు వుండే నిద్రదశ లూనోఖోడ్ గడవనుంచి వున్నది. నిద్రదశ వెళ్ళి, చంద్రోపరితలంపై సూర్యోదయం కాగానే చంద్రశకటం తన కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తుంది.

అమెరికానుంచి లక్ష బేళ్ళ ప్రత్తి దిగుమతికి నిర్ణయం

బొంబాయి, డిసెంబర్ 22— అమెరికా నుంచి లక్ష బేళ్ళ ప్రత్తి దిగుమతి చేసుకొనడానికి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మొత్తాన్ని 1971 ఫిబ్రవరి 28 వ తేదీలోగా నౌకలకు ఎత్తించాలని నిర్ణయించినట్టు, కిక్స్‌షయిల్ కమిషనర్ విడుదల చేసిన ఒక ప్రకటనవల్ల తెలుస్తున్నది.

బేలు ధర, దాని వంపిణీవిధానం గురించి తరువాత ప్రకటిస్తారు.

ప్రతికొనుగోలుకు ఇండియాకు అమెరికా అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— మరి 50 వేల అమెరికన్ బేళ్ళ ప్రత్తిని కొనడానికి అమెరికా భారత ప్రభుత్వానికి అధికారమిచ్చింది. ఇది 62 600 ఇండియా బేళ్ళకు సమానం.

ఈ ప్రత్తి దిగుమతి అయితే ఇండియాలో ప్రస్తుతం వున్న ప్రత్తి కొరత తగ్గుతుంది.

బోధనాభాషగా తమిళం

సలహా సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్టు శ్రీ కరుణానిధి వెల్లడి

మద్రాస్, డిసెంబర్ 22— కాలేజీలలో బోధనాభాషగా తమిళం ప్రవేశపెడతాయన్న విద్యార్థులలో ఒక వర్గానికివున్న అనుమానాలను నివృత్తిచేయడానికి తీసుకొనదగు చర్యలపై ప్రభుత్వానికి సలహా లిచ్చేందుకు త్వరలో విద్యావేత్తలసంఘాన్ని నియమించ మన్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీకరుణానిధి వెల్లడించారు.

తాను నియమించనున్న సంఘం త్వరలోనే నివేదిక సమర్పించగలదని. అందువల్ల ఆందోళనకు సిద్ధపడవలదని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

స్వీడన్ రాజు గసావ్ నుంచి 1970 సంవత్సరానికి ఫిజియాలజీలో నోబెల్ బహుమతిని స్వీకరిస్తున్న బ్రిటిష్ ప్రొఫెసర్ సర్ బెర్నార్డ్ కాట్జ్

1971 జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం

ఫిబ్రవరి 10, 28 తేదీలమధ్య జరుగుతుందని డైరెక్టర్ శ్రీ వేదాంతం వెల్లడి

విజయవాడ, డిసెంబర్ 18—

మిగతా దేశమంతటితోపాటు ఆంధ్రప్రదేశ్‌లో 1971 ఫిబ్రవరి పదవ తేదీనుంచి 28 వ తేదీ వరకు జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది.

మార్చి ఒకటవ తేదీనుంచి మూడవ తేదీవరకు సవరణ కార్యక్రమం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల డైరెక్టర్ శ్రీ టి. వేదాంతం నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు.

ఉద్యోగుల శిక్షణతో పాటు జనాభా లెక్కల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్టు ఆయన చెప్పారు.

శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఖమ్మం జిల్లాలలోను, ఎజెన్సీప్రాంతాలలోను, వరంగల్ జిల్లాలలో కొన్ని ఏజన్సీ ప్రాంతాలలోను డిసెంబర్ ఒకటినుంచి జనాభా లెక్కల సేకరణ ప్రారంభమయింది. జనవరి 31 వ తేదీనాటికి పూర్తిఅవుతుంది.

దేశ జనసంఖ్య, రాష్ట్రాలలో జన సంఖ్య ఇతర వివరాలు భారత రిజిస్ట్రార్ జనరల్ మార్చి 15 వ తేదీన విడుదల చేస్తారు. ఆంధ్రప్రదేశ్ జనాభా వివరాలు జిల్లాల వివరాలు మార్చి 20 వ తేదీన విడుదల చేస్తారు.

ఒక్కొక్క ఎన్యూమరేటరికి పట్టణ ప్రాంతాలలో అయితే అరు వందల ఇళ్ళు గ్రామీణ ప్రాంతాలలో అయితే 750 ఇళ్ళు కేటాయిస్తారు వీరికి గౌరవ వేతనం 25 రూపాయలు ఇస్తారు.

ప్రపంచంలో జనాభా లెక్కల సేకరణలో మనం పాల్గొంటే కార్యక్రమం మిక్కిలి తక్కువ ఖర్చుతో కూడినదని. శ్రీ వేదాంతం చెప్పారు.

ఈ సారి కంప్యూటర్స్‌సహాయం ఉపయోగిస్తారని, అందువల్ల 1961 కంటె ఈ సారి కార్యక్రమం త్వరగా పూర్తిఅవుతుందని ఆయన అన్నారు.

ఇళ్ళ సంఖ్య, వాటిలో నివసించే ప్రజల సంఖ్యను బట్టి గత ఫిబ్రవరిలోనే ప్రాథమిక జనాభా సేకరణ జరిగినదని ఆ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 460 లక్షలని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— దక్షిణాదిలో అయుర్వేద చికిత్స పొందిన 28 రోజుల తర్వాత నేడు ఢిల్లీ తిరిగి వచ్చిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం చెప్పారు.

రిర్నూలు: ఎట్టణంలోని శ్రీ రామేంద్రస్వామి మఠానుబంధమైన శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మైసూరు రాష్ట్ర సత్యగిరీ మధుగిరి మల్లయ్యస్వామి ప్రతి రోజూ హిందూమత ధర్మాలగురించి అధ్యాత్మికోపన్యాసాలిస్తారు

మంత్రి పదవికి లాటరీ

బీహార్‌లో వినూత్న పద్ధతి

పాట్నా, డిసెంబర్ 22— బీహార్‌లో మంత్రివదవికి ఒకరిని ఎన్నిక చేయడానికి వినూత్న పద్ధతి అవలంబించారు.

ఎస్. వి. డి. ప్రభుత్వాన్ని బలపరుస్తున్న అయిదుగురు ఇండిపెండెంట్లలో ఒకరికి మంత్రిగా తీసుకొనడానికి లాటరీ వేయగా అదృష్టం శ్రీ జైరామ్ గిరికి వరించింది.

అదనపు మీటర్‌గేజ్ ప్లాట్‌ఫారం

సికిందరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు డివిజనల్ సూపరింటెండెంటు వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 2.— సర్వర్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను మెరుగుపరచడానికి సికిందరాబాదు రైల్వే స్టేషన్‌లో అదనపు మీటర్ గేజ్ ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేయనుంబరుగుతుందని సికిందరాబాదు డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ కె. ఎస్. దాట్యాలు ఈ నెల 10 బెంగళూరులో జరిగిన డివిజనల్ రైల్వే ప్రయాణీకుల సలహా సంఘం 69 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ తెలియజేశారు.

వచ్చే ఎప్రిల్ నెలనుంచి సికిందరాబాదు, మహబూబ్ నగర్ మధ్య అదనపు పాసెంజర్ రైలును ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఉదయం, సాయంత్రం వేళలలో దూర ప్రాంతాలకు వెళ్ళే సర్వర్ రైళ్ళు ఎదురు అవుతున్న ప్రయాణీకుల రద్దీని అగ్గించడానికి నిర్దేశించిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయని, కాచీపీట ప్యాసింజరు యార్డు రీమోడల్ చేయడానికి నిర్దేశించిన పథకం మూడవ దశ కార్యక్రమం మొదలైయిన్నదు రీమోడల్ చేసే కార్యక్రమం పూర్తి అయ్యాయిని ఆయన చెప్పారు

హనీన్ నర్సిరోడ్డు – అమ్మకుంట స్టేషన్ల మధ్య జంట రైలుమార్గం నిర్మించే కార్యక్రమం వచ్చే ఎప్రిల్‌లో అమలుకు తీసుకొనడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మీటర్ గేజ్ రైళ్ళలో సరుకుల రవాణాకోసం చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా వున్నాయని శ్రీ కె. ఎస్. దాట్యాలు అన్నారు.

సికిందరాబాదు డివిజన్‌లోని ప్రాంతీ గేజ్ గుడ్స్ రైళ్ళలో సరుకుల ఎగుమతులు గత ఎప్రిల్ నుంచి నవంబరువరకు ప్రోత్సాహకరంగా కొనసాగాయని, సరుకుల రవాణాకు 20 వెల అదనపు వ్యాగన్లను ఉపయోగించడం జరిగిందని డివిజనల్ సూపరింటెండెంటు తెలియజేశారు.

గణపవరంలో వ్యవసాయ, పశు ప్రదర్శనలు

గణపవరం, డిసెంబరు 23— పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంలో సంక్రాంతి సమితి ఎగ్జిబిషన్ కమిటీ ఆధ్వర్యాన వచ్చే నెల మూడు నాలుగు, అయిదవ తేదీలలో వ్యవసాయక, వైజ్ఞానిక, పారిశ్రామిక, పశు ప్రదర్శనలు జరుగుతాయి

ఈ సందర్భంగా వక్తృత్వం, క్రీడల మొదలయిన రంగాలలో పోటీలను నిర్వహించి బహుమతులు నిస్తారు.

శంఖవరం గ్రామం హరిజనులకు ఆర్థిక సహాయం

ముఖ్యమంత్రికి శాసనసభ్యుడు శ్రీ వీరరాఘవరావు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 23— తూర్పు గోదావరి జిల్లాలోని శంఖవరం గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో నష్టపోయారు లైన హరిజనులకు ముఖ్యమంత్రి సహాయనిధి, ప్రజా సహాయనిధులనుంచి ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా శాసనసభ్యుడు శ్రీ ఎం. వి. వీరరాఘవరావు మొన్న ముఖ్యమంత్రిని కోరారు.

ఈ నెల 15 వ తేదీన సంభవించిన ఈ అగ్ని ప్రమాదంలో 250 హరిజనుల పూరిపాకలు దగ్ధమయాయి వీటిలో నివసిస్తున్న హరిజన కుటుంబాలు తమ సర్వస్వాన్ని కోల్పోయారు. బాధితులకు తగు సహాయం చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్టు శ్రీ వీరరాఘవరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

చినపాలెంలో ఖూనీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, డిసెంబరు 23 – తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట తాలూకా నరేంద్రపురం శివారు చినపాలెం నివాసి వాసర్ల నాగమన్నను (60) అతని బంధువు 14వ తేదీ రాత్రి కత్తితో నరికి అతను వెంటనే మృతిచెందినట్టు తెలియవచ్చినది

కొత్తపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఇబ్రహీంపోరీ రాజోలు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సి. సింగ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుడు కొత్తపేట పోలీసువారికి శరణాగతి తెలుపుతున్నట్టు.

స్త్రీ దుర్మరణం

అంబాజీపేట, డిసెంబరు 23— ఇక్కడకు అరుమైళ్ళ దూరంలోగల మామిడికుదురంవద్ద 13వ తేదీ ఉదయం జరిగిన చిన్నకారు ప్రమాదంలో కనుమే గవరమ్మ (50) అనే స్త్రీ వెంటనే మరణించినది. ఈమె ఇదే గ్రామానికి చెందినది.

అద్దెకారు అమలాపురంనుంచి దిల్లాన్న పరంవైపు వెడుతుండగా ఈ ప్రమాదం సంభవించినది.

ప్రమాదం జరిగిన వెంటనే డ్రయివరు అంబాజీపేట పోలీసు స్టేషన్‌కు వచ్చి ప్రమాదం విషయమై ఫిర్యాదు చేసినట్టు తెలిసినది.

అంబాజీపేట సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ శేషారావు భారత శిక్షాస్మృతి 304 (ఎ) క్రింద కేసును రికార్డుచేసి డ్రయివరు గెడ్డంశాన్‌ను కస్టడీకి తీసుకొని రిమాండ్ విధించి అమలాపురం అడిషనల్ జుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు ముందు హాజరుపర్చారు.

అంబాజీపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జంటనగరాల రేషన్ దుకాణాలకు ఆదివారం సెలవు

హైదరాబాద్, డిసెంబరు 23— హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలోని రేషన్ షాపులలోను వున్న రేషన్ దుకాణాలను అన్ని ఆదివారాలు మూసి తెరిచివుంచడానికి బదులు యజమానులను లోగడ యిచ్చిన అనుమతిని రద్దుచేసినట్టు ఒక అధికార ప్రకటన వెలువడింది

రాజమండ్రిలో పత్రికారచయితకు పట్టాభి సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి డిసెంబరు 23— ఎ. టి. ఐ., "ప్రెస్ అప్ ఇండియా" విలేకరి శ్రీ పత్రి వెంకట శేషాద్రిరావు షష్టిపూర్తి సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక హుషానీ రజ్జు వారు మొన్న ఇక్కడ ఇండస్ట్రియల్ కాలేజీలో ఆయనను సన్మానించారు క్లబ్బు కార్యదర్శి డాక్టరు కూచిరాజు రామకృష్ణారావు స్వాగతం పలికారు. సభకు క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ బుజ్జు సీతారామశాస్త్రి అధ్యక్షతవహించారు

సభలో శ్రీయుతులు గంగరం సీతారామాంజనేయులు, మారిసెట్టి నాగేశ్వరరావు, కూనరెడ్డి రామారావు, అవంతి పేరాజు కార్య, సి. ఎస్. ఆదారి, ఎలూరి సూర్యారావు ప్రభృతులు శ్రీ శేషాద్రిరావు గుణగణాలను కొనియాడారు

క్రికెట్ క్లబ్బు

రాజమండ్రి డిసెంబరు 23— స్థానిక క్రికెట్ క్లబ్బు సర్వసభ్య సమావేశం మొన్న డాక్టరు కె. ప్రశాంతికుమార్ అధ్యక్షతన జరిగినది.

ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

ఎమ్ డి జోసఫ్ అధ్యక్షులు, శ్రీ కె. స్వతంత్రకుమార్ కార్యదర్శి, శ్రీ ఎం. రాజేంద్రపాల్ ప్రసాద్ ఉపాధ్యక్షులు, శ్రీ దండ్రిశేఖర్ అజాద్ కోశాధికారి.

అగ్ని ప్రమాదం

రాజమండ్రి డిసెంబర్ 23— ఇక్కడికి ఎనిమిది మైళ్ళ దూరంలోగల కొండగుంటూరు గ్రామంలో మొన్న అగ్ని ప్రమాదం సంభవించి ఇంగాలు పెంకుటిల్లు, మూడు జాబితాపాకలు, 30 బస్తాధాన్యం, పట్టెడు అవాతియోయాయని సంబంధిత స్పెంబ్ శ్రీ గిరజాల బుచ్చిరాజు తెలియచేశారు.

కళా పరిషత్తు పోటీలు

రాజమండ్రి డిసెంబరు 23— గిరిజాపాటి రాజారావు కళాపరిషత్తు ద్వితీయ నాటికల పోటీలు 25, 26, 27 వ తేదీలలో ఇక్కడి టౌన్‌హాల్ కళామందిరంలో జరుగుతాయి రాష్ట్ర మంత్రి శ్రీఅక్కిరాజు రామదేవరావు వీటికి ప్రారంభోత్సవం చేస్తారు. మరునాటి సన్మాన సభకు జిల్లా కలెక్టరు శ్రీ లింగం మాల కొండయ్య అధ్యక్షత వహిస్తారు. చివరి రోజున శ్రీ ఆర్ ఎస్. చలం అధ్యక్షతన జరిగే సభలో శ్రీ కొగంటి విశ్వేశ్వరరావు బహుమతి ప్రదానం చేస్తారు. శ్రీ కేకి అప్పారావు విజేతలను సత్కరిస్తారు మొత్తం 16 నాటికలను ప్రదర్శిస్తారు.

సాధు పరిషత్తు సభలు

రాజమండ్రి డిసెంబరు 23— ఇక్కడి సుబ్రహ్మణ్య మైదానంలో వచ్చే వెంకటమ్మిది. ఎది, 11 వ తేదీలలో అఖిల ఆంధ్ర సాధు పరిషత్తు ఆరవ వార్షిక మహాసభలు పిండ్రపట్టున జరగనున్నాయి

స్వామి విద్యానందగిరి అధ్యక్షతన ఇవి జరుగుతాయి

రాష్ట్రం నలుమూలలనుంచి, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి సుప్రసిద్ధులయిన సాధు సంగాలవు పాల్గొనగలరని తెలుస్తున్నది

ఆహ్వాన సంఘంవారు అన్ని ఏర్పాట్లను చురుకుగా కొనసాగిస్తున్నారు

హర్యానా స్టేట్ లాటరీస్

ఎల్లప్పుడూ పెద్ద బహుమతులు సమర్పిస్తుంది

చెల్లింపులో

[24 వ శీతాకాలపు పెద్ద డ్రా 11-1-1971]

మొదటి బహుమతి (1)	రు. 10 లక్షలు
రెండవ బహుమతి (1)	రు. ఒక లక్ష
మూడవ బహుమతి (5)	రు. 25.000 (ఒక్కొక్కటి)
నాలవ బహుమతి (10)	రు. 5,000 (ఒక్కొక్కటి)
అయిదవ బహుమతి (20)	రు. 1.000 (ఒక్కొక్కటి)

మరియు వేలకొలది ఇతర నగదు బహుమతులు

* ప్రత్యేక ఆకర్షణలు *

1. మొదటి మరియు రెండవ బహుమతి టిక్కెట్ల నెంబర్లు ముందువున్న టిక్కెట్ల నెంబరుమరియు తర్వాత టిక్కెట్టు నెంబరు ఎదునగా రు. 500/- మరియు రు. 250/- లు లక్కీ బహుమతులు యివ్వబడును.
2. మొదటి మరియు రెండవబహుమతి టిక్కెట్ నెంబర్లు సిరీస్‌లో కాక ఇతర సిరీస్‌లో అదే నెంబర్లవల టిక్కెట్లకు ఒక్కొక్కటి రు 500/- మరియు రు 250/-లు లక్కీ బహుమతులు యివ్వబడును.
3. 10,000 లేదా అ పైన టిక్కెట్లు కొన్నవారికి పోస్టల్ చార్జీలు, రవాణా చార్జీలు వుండవు
4. ఏజెంట్లకు ఆకర్షణీయమైన కమిషన్. అదనముగా రు 100/-లకు పైబడిన అన్ని బహుమతులకు ఏజెంట్లు 7½%, సెలర్స్ 2½% పొందుదురు.

టిక్కెట్టు ఒకటి రు. 1/- మాత్రమే

ఇతర వివరములకు, సంప్రతించండి లేదా వ్రాయండి: డైరెక్టర్, హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్

టెలిఫోన్: (ఆఫీసు) 26357 & 28965 (రెసిడెన్స్) 28576



కేవలం 5 పైసలతో మీ కుటుంబాన్ని పరిమితం చేసుకునే శక్తిని మీరు పొందవచ్చు!

కుటుంబ నియంత్రణకోసం మేలిరకం రబ్బరు తొడుగు 15 పైసలకు 3

ప్రభుత్వ సబ్సిడీ ద్వారా తక్కువ ధర

కాన్పుకీ కాన్పుకీ మధ్య తగినంత ఎడం వుండేటట్టు చేసేందుకు

యిప్పుడు, బిడ్డలు యాదృచ్ఛికంగా కాక కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్టు చేసుకోవచ్చు. మీరు కోరుకున్నప్పుడు మాత్రమే మీకు బిడ్డ పుట్టేటట్టు చేసుకునే శక్తిని మీకు నిరోధ్ యిస్తుంది.

మాతా శిశువుల ఆరోగ్యం కోసం

బిడ్డ పక్రమంగా పెరగాలంటే బిడ్డను మొదటి మూడు, నాలుగు సంవత్సరాల్లోనూ ప్రత్యేక జాగ్రత్తతో పెంచాలని డాక్టర్లు చెబుతున్నారు. అంతేకాక, శిశువు ప్రసవించిన తర్వాత తల్లి చక్కగా కోలుకుని తిరిగి ఆరోగ్యం పొందేందుకు కొంతకాలం పట్టుంది. నిరోధ్‌ను వుపయోగించటం ద్వారా మీరు సులభంగా మీ తర్వాత బిడ్డ పుట్టటాన్ని వాయిదా చేసుకోవచ్చు.

నిరోధ్ (కండోమ్) అన్నది సంతాన నిరోధం కోసం పురుషులు వుపయోగించేందుకు మేలు రకం రబ్బరుతో తయారు చేసిన ఒక సాధనం. ఈ రబ్బరు తొడుగును వుపయోగించటం చాల సులభం. సురక్షితం కూడా. వుపయోగించే వారి ఆరోగ్యానికి దానివల్ల ఏవిధంగానూ ప్రమాదం వుండదు. అందుచేతనే నిరోధ్‌ను ప్రపంచమంతటా వుపయోగిస్తున్నారు. నిరోధ్ అన్ని చోట్లా లభిస్తుంది:

కిరాణాదుకాణాలు, స్టాల్లు, మందులషాపులు జనరల్ మర్చెంట్సు, కిళ్ళీ కొట్లు మొదలైన చోటులన్నిటిలోనూ నిరోధ్‌ను పీకలు

తంతి తపాల శాఖ

రిజిస్టరు B6D 300-119" W. B. రాసిన (3 లేదా 3) పై రాడి నిర్మించుటకు డైరెక్టరు జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్ వారిచే అప్రూవ్ కాబడిన లేదా ఇతర ప్రదేశి చెందిన సంస్థల మంచి వీడ్కోలు చేసిన డిసెంబర్ 1-1-71 తేదీ మధ్యాహ్నం గం 3.00లకు లోపు చేరునట్లు పోస్టుమాస్టరు జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాదు వారిచే కోరబడుచున్నవి. స్పెసిఫికేషన్ షీట్, అనుబంధములు, కంట్రాక్టు పరతులు, బ్లాంకెట్ డ్రాయింగులు వగైరాలకు రు. 5/- ఎ.పి.వో.సాధారణ వైరా చెల్లించి రశీదు అభ్యర్థనతోపాటు ఎంపి పొందవచ్చును. స్పెసిఫికేషన్లు వగైరాలకు అభ్యర్థనలు డైరెక్టరు జనరల్ ఆఫ్ సప్లయిస్ సర్వీసెస్ ఆంధ్ర సర్కిల్ వారికి 28-12-70 తేదీన, గం 3.00లకు చేరాలి మరియు, నిబంధనల ప్రకారము టెండర్లు కొండెడుదారులు స్పెసిఫికేషన్లు డ్రాయింగులు వగైరాలు డైరెక్టరు ఆఫ్ సప్లయిస్ సర్వీసెస్, ఆంధ్ర సర్కిల్ హైదరాబాద్. వారిని నుండి పొందిన తర్వాత దాఖలు చేయవలయును

davp 710 (581)/70

వరంగల్, ముంగిమడుగు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

ముంగిమడుగు గ్రామపంచాయతీలో ఈ కింది మరమ్మతులు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదారులు టెండర్లు తిరుగుపరచుటకు టెండర్లు తిరుగుపరచుటకు తేదీ 2-1-1971 సాయంత్రం 4 గం॥ వరకు తరువాత అందిన టెండర్లు విరాకరించబడును. టెండర్లు విరాకరించుటకు సర్పంచుకు అధికారము గలదు.

నెం	పేరు	అంచనా	డిపాజిట్
1.	మెయిన్ బజారు	4000.00	200.00
2.	జె పురం రోడ్డు నుండి రామిరెడ్డి యింటివరకుగల రోడ్డు మరమ్మతు	2000.00	100.00
3.	మెయిన్ రోడ్డు నుండి హరిజనవాడవరకు గల రోడ్డు రిపేరు	2000.0	100.00
4.	బ్రహ్మయ్య యింటినుండి గోడం రాములు యింటి వరకు రోడ్డు రిపేరు	300.00	15.00
5.	కమ్మరిపేట	200.00	10.00
6	మాదిక్యం యింటినుండి నరసయ్య యింటివరకు రోడ్డు మరమ్మతు	200.00	10.00

కె. వెంకట్రామయ్య, సర్పంచ్,

ముంగిమడుగు.

సరసమైన దరలకు ఫైర్‌స్టోన్ టైర్లపంపిణీ

చర్యలు తీసుకొంటున్నట్టు సంస్థ యాజమాన్యం ప్రకటన

బొంబాయి డిసెంబర్ 23—'ఫైర్‌స్టోన్' టైర్లు రబ్బర్ కంపెనీ సంస్థలో ఉత్పత్తి అయ్యే టైర్లను సరసమైన దరలకు పంపిణీ చేయడానికి ఈ కింది విధంగా సత్వర చర్యలు తీసుకొంటున్నట్టు సంస్థ యాజమాన్యం ప్రతిజ్ఞాపత్రికి హామీ యిచ్చింది.

సంస్థలో టైర్లు ఉత్పత్తి చేసే పరిశ్రమ ప్రమాణానికి పెంచడంతోపాటు టైర్ల కొరత ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు టైర్లను రవాణా చేయడానికి కృషి చేయడం జరుగుతుందని టైర్ల కంపెనీ యాజమాన్యం ఒక ప్రకటన చేసింది

నివారణ చేసిన ఎట్టిక రేటుల మేరకు టైర్లను విక్రయించకపోతే డీలర్‌షిప్ రద్దు చేయడం జరుగుతుందని డీలర్లకు హెచ్చరిక చేస్తూ టైర్ల అమ్మకాలలో టైర్ల కంపెనీలు నిర్ణయించిన ఎట్టిక రేటులను అందుబాటులో వున్న టైర్ల విల్వల వివరాలను ప్రదర్శనకు ఉంచాలని వారికి సూచించడం జరిగింది పేర్కొన్నది.

ఎట్టిక రేటలు టైర్ల విల్వల వివరాలను

(మిగిలిన 4 వ కాలంలో)

కళాశాల స్థాయిలో భాషాధ్యయనం సమస్య

జనవరిలో ఎకడమిక్ కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్నట్టు శ్రీ బులయ్య వెల్లడి

(ఆంధ్రజ్యోతి విలేకరి) విశాఖపట్నం, డిసెంబర్ 23—

భాషాధ్యయనం, కాలేజీ కోర్సుల పునర్వ్యవస్థీకరణకు చెందిన సమస్యలను గురించి, జనవరిలో జరిగే ఆంధ్ర యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో చర్చించి, మార్చిలో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య సమర్పించిన 6 పేజీల నోటిని యూనివర్సిటి సిండికేట్ సమావేశంలో చర్చించి అంగీకరించారు

డిగ్రీ తరగతులలో భాషాధ్యయనానికి చెందిన భాగాన్ని తగ్గించాలని ఆ నోట్‌లో సూచించబడింది

రెండు సంవత్సరాల హయ్యర్ సెకండరి కోర్సులో రెండు భాషలను అధ్యయనం చేయాలని డిగ్రీ తరగతులలో ఎక్జిజిటులను అధికతర ప్రాముఖ్యం ఇచ్చే ఉద్దేశంతో భాషాధ్యయనం అవసరిరించలేదని కొఠారి కమిషన్ నివేదికలో వున్న సూచనను 1970 మేలో జరిగిన సమావేశం మినిట్స్‌లో రికార్డు చేశారు

బోర్డు ఆఫ్ స్టడీస్ సంయుక్త సమావేశం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళాలని సిండికేట్ నిర్ణయించింది.

బి.ఎస్.సి. కోర్సు విషయంలో ఇంగ్లీషు భాషను తప్పనిసరిగా బోధించడం, బి.ఎ., బి.కాం. కోర్సులలో ఇంగ్లీషు లేదా మరొక భాషాధ్యయనాన్ని కొంతమేరకు తగ్గించాలి. బోధన జరగాలని యూనివర్సిటికి చెందిన సైన్సు, ఆర్ట్స్ కాలేజీల అధ్యాపకుల సంయుక్త సమావేశంలో నిర్ణయించారు.

భాషాధ్యయనానికి సంబంధించిన వాస్తవ పుస్తకాలను ట్యుటోరియల్ పద్ధతి పైన సమస్యలను పరిష్కరించే తయారీని గురించి చర్చించడానికి నిర్ణయాలను తీసుకోవడానికి సిండికేట్ ఒక ఉపసంఘాన్ని నియమించ తలపెట్టింది

ఈ విధంగా తీసుకోబడిన నిర్ణయాలను భాషాధ్యయన బోర్డులకు, రాష్ట్రంలోని అన్ని కాలేజీలకు పంపి వాటిపై అభిప్రాయాలను పేర్కొనమంటారు. ఈ అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని సిండికేట్ ఉప సంఘం తన తుది సిఫారసులను యూనివర్సిటికి చేస్తుంది

ప్రస్తుతం సిండికేట్ ముందు సమర్పించిన సూచనలు ఎనిమిది. కాలేజీలలో ఆంగ్లభాషాధ్యయనానికి చెందిన సమస్యను పరిశీలించడానికి మద్రాసు యూనివర్సిటికి చెందిన ఒక ప్రొఫెసరు హైదరాబాద్, కరీంనగర్‌లలో వున్న ఇంగ్లీషు హైస్కూలకు చెందిన ఇద్దరు డైరెక్టర్లు ఆంధ్ర యూనివర్సిటి ఆంగ్ల భాష శాఖకు చెందిన ఒకరు. ఇద్దరు అధ్యాపకులతో కూడిన ఉపసంఘం ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి ఒక నివేదిక సమర్పిస్తుంది. డిగ్రీ తరగతులలో భాషాధ్యయనానికి చెందిన కార్యక్రమానికి తుది స్వరూపం యివ్వడానికి ఈ ఉప సంఘం కృషి చేస్తుంది

కాలేజీలలో భాషను కాపుండా, రష్యన్ భాషలను వెలువరించే మాటిష్టైన తెలుగు భాషను రూపొందించడానికి, ఏ విధంగానే ఒక ఉపన్యాసాన్ని నియమించడానికి నిర్ణయించారు

మాతృ భాషాధ్యయనాన్ని అమలుపరచే సంవత్సరంలో, కొత్త సమస్యలు యెదుర్కొన్నట్టయితే యాదుకు సంబంధించిన సంస్థల వ్యక్తుల అభిప్రాయాలను స్వీకరించి వాటిని పరిశీలించడం జరుగుతుందని శ్రీ బుల్లయ్య ఎత్తికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు

గత రెండు రోజుల నుంచి జరుగుతున్న సిండికేట్ సమావేశం నిన్న మధ్యాహ్నానికి పూర్తి అయింది సిండికేట్ ఆమోదంతో, ఆంధ్ర యూనివర్సిటీ అభివృద్ధి నిధిని ప్రారంభించడానికి సిండికేట్ నిర్ణయించింది.

విశ్వవిద్యాలయ అభివృద్ధి నిమిత్తం యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ మంజూరు చేసే నిధులు విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు, యూనివర్సిటికి వచ్చే ఆదాయ వనరులని ప్రస్తుత విశ్వవిద్యాలయం అభివృద్ధి నిధి దాటడానికి ప్రజలకు విజ్ఞప్తి చేయడం ద్వారా కొంత దన్నాన్ని పెంపొందించవచ్చునని. శ్రీ బుల్లయ్య తన నివేదికలో సూచించారు.

కొత్తగా అమలులోకి వచ్చే ఇంటర్ మీడియేట్ తరగతి. ఇంటర్ బోర్డు అధ్యక్షులు పుంజుంగారు ఏ యూ సి ఏ తొలగించిన తరువాత యూనివర్సిటికి ఆర్థికంగా పెద్ద చెల్లు తగులుతుందని శ్రీ బుల్లయ్య వివరించారు

ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఒక పరిశ్రమ నెలకొల్పవలసినట్లు దాని ద్వారా యూనివర్సిటికి కొన్ని లాభాలను సంపాదించవలసినట్లు ఆయన తెలియజేశారు.

యూనివర్సిటీ ఆర్థిక పరిస్థితి బాగు చేయడానికి, తీవ్రమైన కృషి జరపాలని ఆయన అన్నారు.

(2వ కాలం తరువాయి)

ప్రవర్తించి దుకాణాలలో పుండే పైర్లు సరసమైన రేటులకు విక్రయించడం జరుగుతుందని వస్త్రకారులు పైర్లను ఇతర రాష్ట్రాలకు రవాణా చేసే పద్ధతిపై అంక్షలు విధించడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొనింది.

ట్రక్కు యజమానులకు వెడుగా సరఫరా చేసే పైర్ల సంఖ్యను పెంచడం జరుగుతుందని ఎడిమోబాల్లు లేక ట్రక్కుల బాహాటంగాని అంతకు ముందు గాని వున్నవారికి ప్రీఫరెన్సు యజమానులుగా పరిగణించి వారికి వెడుగా పైర్లు సరఫరా చేయడం జరుగుతుందని 'ఫైర్‌స్టోన్' పైర్ల సంస్థ యాజమాన్యం తెలియచేసింది కంపెనీ సరఫరా చేసే పైర్ల విల్వలలో కొన్నిటిని సహకార సంస్థలద్వారా విక్రయించడానికి ఎర్పాట్లు జరుగుతాయని ప్రకటనలో తెలిపింది.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, డిసెంబర్ 23—

నెంది 1 కిలోగ్రాము	645.00
10 గ్రాములు	6.60

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	750.00
పాలకొల్లులో	600.00
అమలాపురంలో	550.00

(ధాన్యం కొత్తవి)

అక్కుబట్ల	100 కి. గ్రా. 50.00
నెంబట్ల	—

బియ్యం

అక్కుబట్ల (పాతవి)	100 కి. గ్రా 97.00
నెంబట్ల (పాతవి)	120.00

అపరాలు

కందులు	120.00
మినుములు (కొత్తవి)	140.00
పెసలు (కొత్తవి)	115.00
శనగలు (దేశవాళి)	110.00
వేరుశనగకాయలు	—
వేరుశనగ పప్పు	—
వేరుశనగ నూనె	445.00

బి. ఫార్మ డిగ్రీ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిసెంబర్ 23— ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు నవంబరులో బి. ఫార్మ డిగ్రీ పరీక్షలలో ఈ కింది విధంగా అయా రిజల్టు వెంకట్లగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినట్లు రిజిస్ట్రారు ప్రకటించారు:

బి. ఫార్మ I

(న్యూ రెగ్యులేషన్సు)

మొదటి సంవత్సరం

ఇంగ్లీషు: 9 మార్కులే

మాథమాటిక్స్ I: 4 7 13

ఫిజిక్స్ I: 4 8 12 13

జనరల్ కెమిస్ట్రీ: 11 మార్కులే

బోటనీ: 9 10 11 13

జూలజీ: 19 మార్కులే

వర్క్‌షాప్ ప్రాక్టీస్ (ప్రాక్టికల్): ఎవరూ లేరు

6 వ నెంబరుగల అభ్యర్థి పరీక్షా ఫలితాన్ని తరువాత ప్రకటిస్తారు.

బి ఫార్మ II

(న్యూ రెగ్యులేషన్సు)

రెండవ సంవత్సరాంతం

ఇంగ్లీషు II: 16 17

మాథమాటిక్స్ II: 16 27

ఫిజిక్స్ II: 18 20 21 22 24 30

ఇనార్గానిక్, ఎనలిటికల్ కెమిస్ట్రీ: 15 19 21 26

ఫిజికల్ కెమిస్ట్రీ 18 19 20 29 30

ఆర్గానిక్ కెమిస్ట్రీ: 18 19 21 23 26 28

ఫిజియాలజీ 22 24 30

ఇండస్ట్రియల్ మేనేజిమెంటు: ఎవరూ లేరు.

25 వ నెంబరు గల అభ్యర్థి ఫలితాన్ని తరువాత ప్రకటిస్తారు.

పారు I

(ఓల్ రెగ్యులేషన్స్)

రెండవ సంవత్సరం

ఇంగ్లీషు II: ఎవరూ లేరు

మాథమాటిక్స్: 31 మార్కులే

ఫిజిక్స్: 32 మార్కులే.

ఫిజియాలజీ మొదలయినవి: ఎవరూ లేరు

మూడవ సంవత్సరాంతం

మైక్రో బయాలజీ: 32 34 35

ఎకనమిక్స్, బిజినెస్ మేనేజిమెంటు: 33 మార్కులే

బి. ఎస్‌సి. (స్పెషల్) డిగ్రీ

బి. ఎస్‌సి. (స్పెషల్) డిగ్రీ పరీక్షలకు సంబంధించి జియాలజీ (మెయిన్) మాథమాటిక్స్, ఫిజిక్స్ (సప్లిమెంటరీ) పరీక్షలలో రెండవ సంవత్సరాంతంలో మాథమాటిక్స్ (సప్లిమెంటరీ) 36వ నెంబరుగల అభ్యర్థి ఒక్కడు మాత్రమే కృతకృత్యులయారు

నాగార్జునసాగర్ కాల్వల సిబ్బంది తగింపు నిర్ణయం

అమలుపరచవలదని ప్రభుత్వానికి ఉద్యోగుల సంఘం అభ్యర్థన

(ఆంధ్రజ్యోతి విలేకరి) నందిగామ డిసెంబర్ 23—

నాగార్జున సాగర్ కాల్వల సిబ్బంది తగ్గింపు నిర్ణయాన్ని అమలుపరచవలదని, తమను నిరుద్యోగానికి గురి చేయవలదని ప్రభుత్వాన్ని ఉద్యోగుల సంఘం వారు అభ్యర్థిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దాతగిరి తరగతి ఉద్యోగుల సంఘం నందిగామ తాలూకా శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. అంజయ్యరావు పేరుతో ప్రకటనచేస్తూ విషయాన్ని ఈ కింది విధంగా వివరించారు:

"శాస్త్రి ఇరిగేషన్ శాఖ మంత్రి అదే పాలసారం నాగార్జున సాగర్ కాల్వల యూనిట్‌లో రామన్న సంవత్సరాలనుంచి గ్రాంటు ఎక్కువగా వుంటుంది కనుక అందులో ఎవరి చేత పనిచేసే సిబ్బందిని తీసివేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేయనున్నట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం 40 శాతం తగ్గించడానికి కాల్వల డివిజన్ ఇంజనీరు ఆఫీసునుంచి ప్రపోజల్స్ వెళ్ళాయి

ఆ విధంగా ఉత్తర్వులు అమలు జరిగితే సిబ్బంది రిట్రెంచ్‌మెంటు 107 వ సంవత్సరంలోనే మరొకసారి రాష్ట్రంలో ఎదుర్కొనవలసి వస్తుంది.

మూడు సంవత్సరాలకే రిట్రెంచిమెంటు జరిగితే సిబ్బంది ఎన్ని కష్టాలకు గురికావలసి వస్తుందో ప్రభుత్వం బాగా పరిశీలనతో అలోచించవలసి వున్నది.

ఈ విషయంలో శాసన సభ్యులు, అధికార, అనధికార ప్రముఖులు తగు చేసికొని రిట్రెంచ్‌మెంటును విచారించవలసినదిగా అభ్యర్థిస్తున్నాము

నాగార్జున సాగర్ కాల్వల యూనిట్‌లో తగ్గింపు తప్పనిసరే అయితే ఇక్కడి సిబ్బంది పేరే వర్కిల్సుకాకాని. కొత్తగా పెట్టబడిన ఉక్కు కర్మాగారానికాని బదిలీ చేయవచ్చు.

ముఖ్యంగా నూనెలపై జరుగు ఓవరి పిర్స్ క్లరికల్ సిబ్బంది. వారిని తరగతి ఉద్యోగులుగా ఈ విషయమై ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వంవారు ప్రజాసేవకులు కాబట్టి సహేతుక రిట్రెంచ్‌మెంటు విచారణకు కొద్దిపాటివలసినదిగా కోరుతున్నాము

26 వ తేదీన రాష్ట్రపతి తిరుపతి రాక

హైదరాబాద్, డిసెంబరు 23— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ నెల 26 వ తేదీ సాయంత్రం తిరుపతికి వస్తారు. ఆయన శ్రీ కాళహస్తికి కూడా సందర్శిస్తారు.

రాష్ట్రపతి 27 వ తేదీ మధ్యాహ్నం మద్రాసుకు వెడతారు.

కృష్ణాజిల్లాలో అర్థసంవత్సర పరీక్షలు వాయిదా

పెడన, డిసెంబరు 23 కృష్ణా జిల్లా పరిషత్తు కామన్ సర్వీసెస్ బోర్డు వారి ఆధ్వర్యాన జరుగుతున్న అర్థ సంవత్సరాల పరీక్షలను 27 మంది అంధ్రరాష్ట్ర ఉద్యోగ సంఘ ప్రదర్శన విజయవాడలో జరుగుతున్న కారణంగా వాయిదా వేసినట్టు, 28 మంది 31 వ తేదీ వరకు జరగవలసివున్న ఈ పరీక్షలను వచ్చే నెల వాయిదా తేదీ నుంచి జరుపుతారని బోర్డు కార్యదర్శి శ్రీ వి. విష్ణువర్ధనరావు తెలియచేశారు.

చీరాలలో పత్రిక ఆవిష్కరణ

చీరాల, డిసెంబరు 23— ఇక్కడి నుంచి స్వతంత్ర పార్టీ నిర్వహిస్తున్న "స్వతంత్ర పందిళ్ళ" వారపత్రికను ఆ పార్టీ ప్రముఖులు శ్రీ జె. కృష్ణమూర్తిగారు మొన్న ఆవిష్కరించారు.

శ్రీ కోటయ్యగారు ఉపేంద్రగుప్త ఈ పత్రికను నిర్వహించారు. అధ్యక్షత వహించారు.

పత్రిక గౌరవ సంపాదకులు శ్రీ ఎం. రామమూర్తి పత్రిక ప్రాధాన్యత గురించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల మాజీ అధ్యక్షుడు నుంచి ఇటీవల శాసనసభకు పట్టంగా ఎన్నికయిన శ్రీ వడ్డి నాగేశ్వరరావుకు సన్మానం జరిగినది.

అక్రమమని నిషేధ సమస్యా ప్రకటన

హైదరాబాదు, డిసెంబర్ 23— తమవద్ద బ్యాంకులలో కొన్ని ఉద్యోగాలు కేంద్ర బ్యాంకుకి చెందినవిగా తరలించడానికి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం పట్ల రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల సమస్యా కేంద్ర కమిటి పదారం ప్రకటించింది. ప్రభుత్వం తీసుకొనదలచిన ఈ చర్య పక్షపాతమైనదికాదని, ఇది ఉద్యోగాలలో వివక్షం చూపడానికి, ఉద్యోగులను నిరుత్సాహపరచడానికి ఉద్దేశించబడినదని అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ బ్యాంకు ఉద్యోగుల సమస్యా కేంద్ర కమిటి ఒక తీర్మానం చేసింది.

వాయిదాలపై ట్రాన్సిస్టరు

5 బ్యాండ్స్, అల్ వరల్డ్ బ్యాండ్ ట్రైన్ "పీపుల్" ట్రాన్సిస్టరు. ఇది ఖరీదు నెలకు రు 5/- చొప్పున వాయిదాపై లభిస్తుంది. ప్రతి పట్టణమునకు, గ్రామమునకు పంపబడును. వ్రాయండి:

VIJAY SALES (AJ)

ArjunNagar YusafSarai. NewDelhi

తంతి-తపాల శాఖ

దిగువ తెలియపర్చబడిన పనికి సీలు వేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సివిల్ డివిజన్ (సి అండ్ బి) 3.4.347, బషీర్‌బాగ్, హైదరాబాద్-27 (అ॥ప్ర॥) వారిచే కోరబడుచున్నవి. (1) కోఠీలోని ఇండస్ట్రియల్ బాంబే వస్త్రాలు మరియు శాలిటరీ ఇన్‌స్టలేషన్స్‌తోపాటు కోగ్నిజెంట్ బిల్డింగ్ నిర్మాణము (2) ఆర్కైవ్ భవన్ పక్కన కోగ్నిజెంట్ రిసెప్షన్ సెంటర్ బిల్డింగ్ మరియు స్టాఫ్ క్వార్టర్లు టైపు III. 2) నిర్మాణము (3) బిమ్మంమెట్టువద్ద హెడ్ పోస్టాఫీసు మరియు పోస్టు మాస్టర్లు ఆఫీసు నిర్మాణము 1 2, 3 అంతస్తులకు వరుసగా ఎస్టిమేటు విలువ రు. 1,69,000/-, రు. 1,49,881/- రు. 2,70,654/- ఎర్నెస్టుమనీ రు.4,225/- రు. 3,521/-, రు. 6,766/- 1, 2 అంతస్తులకు పెండరు ఫారం పెట్టు ఒకటికి రు. 10/- అంతస్తు 3 కు పెండరుఫారం పెట్టు ఒకటికి రు. 15/- 28-12-70 మధ్యాహ్నం గం. 3-00 ల వరకు పొందవచ్చును. వివరములకు 28-12-70 తేదీ ఇండియన్ ప్రెస్ అర్గస్ చూడవచ్చును.

davp 710 (585 /70

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజాపనుల శాఖ

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు ఎ. శబ్బు డి కంట్రాక్టర్లు (క్లాసు 3) మరియు పరములకుండి నిర్జీత ఫారములలో కోరబడుచున్నవి

సీలువేసిన టెండర్లను సూపరింటెండింగు ఇంజనీరు వాల్తేరు సర్కిలు, విశాఖపట్నంవారి కార్యాలయమునకు 20.1.71 తేదీ సాయంకాలము 4 గం॥ లోపు అందునట్లుగా పంపబడవలయును. టెండర్లు అదే రోజు సాయంకాలము 4 గం॥ 30 ని. హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములను సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో పనిచేయు వేళలయందు తేదీ 10-1-71 నుండి 18-1-71వరకు ప్రతి ఒక్కరికి రు.20.00 చొ॥ చలానాద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, కాండివారి కార్యాలయము డివిజను, దామ్‌పైటు, నరసన్నపేట, సర్పవట్టం తాలూకావారి పేరునకు చెందునట్లుగా P W iii అకౌంటు రెమిటెన్సునకు వెళ్లించి చలానాను దరఖాస్తు ఫారమునకు జతపర్చవలెను.

చలానా లేని దరఖాస్తు పిల్లనేరదు టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు.

టెండరు ఫారములకొరకు దరఖాస్తు తేది 10-1-71 లోపుగా అందునట్లు పంపించవలయును. సాధారణముగా 10-1-71 తేదీ దాటి వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

కట్టవలసిన ధరావతుసొమ్ము అంతయు చలానారూపమున రెమ్యూనరేటివ్ హెడ్డు కింద ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, కాండివారి కార్యాలయము డి జమ చేయునట్లుగా ప్రజాపరిలో కట్టవలయును. ఏ ఒక్క టెండరుకాని లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము తెలియపర్చకుండిగనే తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరు, వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం వారికి సర్వ హక్కులు గలవు.

నెం.	పని పేరు	డిపాజిట్లు రు.	కంట్రాక్టు ఫారము	గడువు	టెండరు ఫారము ధర	టెండరు ఫారమునకు అప్లికేషన్ పంపుటకు ఆఖరు తేది	టెండరు ఫారముల అమ్మకము తేది
1	2	3	4	5	6	7	8
1.	విశాఖపట్నం జిల్లా సర్కిల్ పట్నం తాలూకా [illegible] వారి కొత్తగూడెం దగ్గర నున్న [illegible] నిర్మాణము [illegible]	4,830	L. S.	12 నెలలు	రూ.20.00	10-1-71	10-1-71 TC 18-1-71

కె. జగన్నాథరావు,

సూపరింటెండింగు ఇంజనీరు,

వాల్తేరు సర్కిలు (ఏ డబ్ల్యు డి.) విశాఖపట్నం-3

పుష్కలమైన పంటలకు ఫాక్టమ్‌ఫాస్

వరి పైరుగాని, చెఱకు పైరుగాని మరే ఇతర పైరుగాని. మీ పైర్ల కవసరమైన పూర్తి ఆహారాన్ని ఫాక్టమ్‌ఫాస్ అందిస్తుంది. పైర్లు, ఆరోగ్యవంతంగాను, వీర్యవంతంగాను, పెరిగి అధికోత్పత్తినిచ్చేటట్లు చేస్తుంది. ఫాక్టమ్‌ఫాస్‌తో ఎప్పుడూ పుష్కలమైన పంటే.

వరి, చెఱకు పైర్లకు శిఫారసు చేయబడిన ఎరువుల మోతాదులు. ఎకరానకు కిలోగ్రాములు

	ఫాక్టమ్‌ఫాస్ 16 : 20	మ్యూరియేట్ ఆఫ్ పొటాష్	యూరియా
1 వరి:			
(ఎ) అధిక దిగుబడినిచ్చే రకాలు	180	50	58
(బి) దేశవాళి రకాలు	185	26	12
2 చెఱకు:			
(ఎ) ఎక్‌సాలి (10 నెలల పంట)	170	40	190
(బి) అడ్‌సాలి (18 నెలల పంట)	230	80	316

FACT

ఫాక్ట్ కర్షక బంధు

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్, ఉద్యోగమండల్-కేరళ

ఆంధ్రప్రదేశ్ ఏరియా ఆఫీసు: షాపూర్‌వాడీ, హైద్రాబాద్-4.

ప్రాంతీయ కార్యాలయాలు:- నిజామాబాద్, వరంగల్, కర్నూలు, నెల్లూరు.

Ariz S:EKM.FT.153.TL

ఆకాశవాణి

శుక్రవారం డిసెంబర్ 25

విజయవాడ

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార వివరాలు, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 భక్తి సమయం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 7.40 సుప్రభాతగీతి, 8.00 హిందీలో వార్తలు, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్ వెళ్ళే, మ॥ 11.45 చిత్రతరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 వనితావందనం, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్టానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 జనపదసంగీతం, 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం, 6.30 చిత్రతరంగిణి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు, 7.45 యువవాణి, 8.45 హిందీలో వార్తలు, 9.15 క్రిస్మస్ ఎండుగ — ప్రసంగం, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6.25 వందేమాతరం, 6.30 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 7.40 సూక్తిముక్తావళి, 8.00 హిందీలో వార్తలు, 8.15 వార్తలు, 8.30 నేతి శ్రీరామశర్మ, 9.00 వాతావరణ సూచన, 12.05 చిత్రసీమ, 12.20 హిందీ పాఠం, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 5.55 ప్రసారవిశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 చలితసంగీతం, 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం, 6.30 చిత్రతరంగిణి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు, 7.45 యువవాణి, 8.45 హిందీలో వార్తలు, 9.15 సమైక్య భారతి, 9.30 సంగీతోత్సవం, 12.00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

ఉ॥ 6.10 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.45 ఫిల్మ్ సంగీతం, మ॥ 2.20 విలయ విద్యాంసులు, 2.30 నేతి శ్రీరామశర్మ, 7.00 ఫిల్మ్ సంగీతం, 8.15 మరాటి కార్యక్రమం, 8.30 సుగమ సంగీతం, 8.45 హిందీలో వార్తలు, 9.00 చిత్రమట్టే, 10.30 జనగణమన, ప్రసార సమాప్తి.

ఆసియా ఆటల పోటీలలో జపాన్‌కు అగ్రస్థానం

బ్యాంకాక్, డిసెంబరు 23— మొన్న ఇక్కడ పదిమూడవదైన ఆసియా ఆటల పోటీలలో స్వర్ణ పతకాలలో జపాన్ ఎక్కువ సంపాదించింది.

మొత్తం స్వర్ణపతకాలలో 74 పతకాలను జపాన్ సాధించుకొన్నది. కడచిదపసారి పొందిన పతకాలకన్న ఇప్పుడు నాలు తక్కువ గెల్చుకొన్నది.

ఇంత పెద్దఎత్తున జపాన్ స్వర్ణ పతకాలను కైవసం చేసుకొనడంతో మిగిలిన దేశాలు మిగిలిన పతకాల కొసం పోరాడాయి.

ద్వితీయ స్థానాన్ని ఆక్రమించిన ఉత్తర కొరియా 18 స్వర్ణ పతకాలను గెల్చుకొన్నది.

కలకత్తా, డిసెంబరు 23— మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతతో బొంబాయి జట్టు ఇరానీ ట్రోఫీని గెలుచుకున్నది.



25-12-70 ఉదయం ఆటతో : రాజమండ్రి - అప్సరలో



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Naria Venkateswara Rao.